Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

J.H.Kumar
HANUMAN Digitals
97043 78777,96421 56560
hanumandigitalsvizag@gmail.com
#48-7-46, First Floor, Flower Market,
Srinagar, Ramatalkies Down, VSP - 16
One Stop Solution for your Printing needs....

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 144 విశాఖపట్నం, 16 మార్చి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎలక్టోరల్ బాండ్లపై స్పందించిన నిర్మలా సీతారామన్



దిల్లీ: ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన వివరాలు బహిర్గతం అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల సంఘానికి వివరాలు సమర్పించగా వాటిని ఈసీ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అయితే, ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయని పలువురు గుర్తు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.

విరాళాలకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దాడులకు సంబంధం ఉందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాగానం అంటూ నిర్మలా సీతారామన్ కొట్టి పారేశారు. "ఈడీ.. కంపెనీల తలుపులు తడితే తమను తాము రక్షించుకోవడానికి ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశారనుకోవడం ఊహాగానమే అవుతుంది. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా ఈడీ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి కదా! దాన్నేమనాలి?" అని ఆమె ప్రశ్నించారు.

"ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చిన విరాళాలు మొత్తం భాజపాకే వెళ్లాయని చాలా మంది భావిస్తున్నారు. భాజపాతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలకు కూడా వెళ్లాయి కదా!" అని సీతారామన్ అన్నారు. పూర్తి వివరాలు సమర్పించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించించడం గురించి ప్రస్తావించగా.. ప్రస్తుతం ఆ అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. కోర్టు అడిగిన వివరాల సంగతి ఎస్‌బీఐ చూసుకుంటుందన్నారు.

ఎన్నికల బాండ్ల స్కీమ్ గురించి మాట్లాడతూ.. గత వ్యవస్థలోనూ లోపాలు ఉన్నాయి కదా అని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. తనకంటే ముందు ఆర్థిక మంత్రిగా పనిచేసిన అరుణ్‌జైట్లీ మునుపటి కంటే మెరుగైనదిగా భావించి ఈ ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు కొనుగోలు చేసిన బాండ్లు నేరుగా రాజకీయ పార్టీల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిన ఈడీ



హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు. "చట్టానికి

(మిగతా 2లో)

## వైసీపీలోకి ముద్రగడ - కీలక బాధ్యతలు ఇచ్చారా ?



ఎన్నికల వేళ గోదావరి రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ వైసీపీలో చేరారు. సీఎం జగన్ అయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. జనసేనాని పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గోదావరి జిల్లాల్లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ప్రధానంగా కాపు ఓట్ బ్యాంక్ పైనే ఆశలు పెట్టుకుంది. ఇదే సమయంలో ముద్రగడ వైసీపీలో చేరటంతో..సీఎం జగన్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు.

**వైసీపీలోకి ముద్రగడ**

కాపు ఉద్యమ

(మిగతా 2లో)

## నేడు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్

**దిల్లీ:** సార్వత్రిక ఎన్నికలకు శనివారం (మార్చి 16) నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు.




ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.

గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో

(మిగతా 2లో)

## జగనన్నా.. అంతఃకరణశుద్ధి అంటే అర్థం తెలుసా?: సునీత



కడప: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్షపడాలని పోరాడుతున్న తనపై నింద మోపుతారా అని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి ప్రశ్నించారు. హత్యతో తన కుటుంబానికి సంబంధముంటే ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. వివేకానందరెడ్డి జీవితాంతం వైఎస్ఆర్ కోసమే పనిచేశారని చెప్పారు. ఉమ్మడి కుటుంబానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. ఫ్యాక్షన్, హింసను తగ్గించాలని నిత్యం ఆలోచించేవారని చెప్పారు.

**మమ్మల్ని పట్టించి ఆ బహుమతి అందుకోండి**

"వివేకానందరెడ్డి మనకి దూరమై ఐదేళ్లయింది. ఆయనకు అంత కీడు ఎలా తలపెట్టారని ఆలోచిస్తున్నప్పుడే జగనన్న సీఎం అయ్యారు. ప్రజలందరికీ న్యాయం చేస్తానని ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అది చూసి మనమంతా గర్వపడ్డాం. జగనన్నను ఒక ప్రశ్న అడుగుతున్నా.. అంతఃకరణశుద్ధిగా అంటే అర్థం తెలుసా? వివేకాను చంపిన వారికి, చంపించిన వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత మీకు ఉంది. ఇప్పటివరకూ హంతకులకు శిక్షపడేలా ఎందుకు చేయలేదు? మీ ప్రమాణాన్ని ఎందుకు నిలబెట్టుకోలేదు.? మేం ఈ నేరం చేశామని చెప్పడం మీకు ఎబ్బెట్టుగా లేదా? ప్రభుత్వంలో ఉండి.. మాపై ఆరోపణలు చేయడమేంటి? హంతకులను పట్టిస్తే రూ.5 లక్షలు ఇస్తామని సీబీఐ ప్రకటించింది. జగనన్నా.. మమ్మల్ని పట్టించి

(మిగతా 2లో)

## ఏయూ సిబ్‌లో నూతన సదుపాయాలు కల్పన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(సిబ్) లో విద్యార్థులకు ఉపయుక్తంగా అభివృద్ది చేసిన నూతన వసతులను విద్యార్థులతో కలిసి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఆర్.ఓ వాటర్ ప్లాంట్, డిజిటల్ లైబ్రరీ, మూడు షటిల్ బాట్మింటెన్ కోర్టులను ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీకి అవసరమైన కంప్యూటర్లను ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇ.శంకరరావు బహూకరించారు. విద్యార్థులకు వారి కళాశాల ప్రాంగణంలోనే ఉపయుక్తంగా నిలచే షటిల్ కోర్టులను నిర్మించారు.

(మిగతా 2లో)

## గవర్నమెంట్ కంటి హాస్పిటల్ వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ధన్ ఫౌండేషన్ & లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ కంటి హాస్పిటల్ వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ కార్యక్రమం శుక్రవారం స్థానిక కొత్త జాలారిపేట లోనీ రామమందిరం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించడం జరిగింది. అవసరమయ్యే వారందరికీ ఉచితంగా కళ్ల జోడ్లు మరియు కంటి అపరేషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ పుత్సాహంగా వినియోగించుకుంటున్నారు అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ యం.యం. మహేష్ సంతోషాన్ని వ్యక్త పరిచారు. లయన్స్ అశోక్ కుమార్ అగర్వాల్, పూర్వ

(మిగతా 2లో)




## వైకాపా ఎంపీ అభ్యర్థి కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక బీచ్ రోడ్లో విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోని పేదలకు అందుతున్న పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమృద్ధిగా అందుతున్నాయి అంటే దానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని కేవలం శిలాఫలకాలతోనే కాలం వెళ్లబుచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో మూడు పోర్టు పది ఫిషింగ్ హార్బర్లు నిర్మించి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని సుబ్బారెడ్డి చెప్పారు. విశాఖ షిప్ యార్డ్ సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఆ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తి పోర్టు సుస్థిరతకు బొత్స ఝాన్సీ విశేష కృషి చేశారని, విశాఖ ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగిన బొత్స ఝాన్సీ ని తిరిగి గెలిపిస్తే ఈ ప్రాంతానికి మరింత మేలు జరుగుతుందని, అలాగే విశాఖపట్నం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేకమందికి పదవులు ఇచ్చారని, తిరిగి జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకువచ్చి రుణం తీర్చుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. సమాజానికి మంచి చేయాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తిరిగి ఆయన ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సత్యనారాయణ ఉద్ఘాటించారు. రాష్ట్రంలో దోపిడీదారులకు నిజాయితీపరులకు మధ్య యుద్ధం జరుగుతోందని బొత్స సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పరిపాలనలో అవినీతిని చూసామని, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని చూస్తున్నామని ఆయన చెప్పారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పార్టీ ఏనాడు విస్మరించదని, వారికి సముచితస్థానం కల్పిస్తుందని బొత్స చెప్పారు.

ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేశారో చెప్పలేక ముఖం చాటచేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూపి ఓట్లు అడుగుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే

(మిగతా 2లో)

# ఎస్.జి.పి.ఎ రాష్ట్ర కార్యదర్శిగా సోమేశ్వరరావు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి తాలూకా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిహెచ్ సోమేశ్వరరావుని గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాజనసభలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అనకాపల్లి జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నుండి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘ సభ్యులు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి అన్ని విధాలా అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# తూర్పులో మార్పు కోసం పోటీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు నియోజక వర్గంలో గత 15 ఏళ్లుగా సేవలు చేస్తున్నాము అని ప్రజా ప్రస్థానం పార్టీ అధ్యక్షుడు ముకుంద పేర్కొన్నారు. ఆయన ద్వారకా నగర్ పౌర గ్రంధాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 2021 లో పేదల సంక్షేమం కోసం ఈ పార్టీ స్థాపన జరిగింది అని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో తాను తూర్పు నియోజక వర్గంలో ప్రజా ప్రస్థానం పార్టీ తరపున

ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అని పేర్కొన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెలగ పూడి డమ్మీ అయిపోయారు అని విమర్శించారు.

యువత ఉపాధి లేక పెన్షన్, ఇళ్లు అందక ఇక్కట్లు పడుతున్నారు అని వాపోయారు. రంగా హత్య కేసు నిందితుడు వెలగ పూడి విజయవాడ నుంచి పారిపోయి విశాఖ వచ్చారు అన్నారు. తూర్పులో మార్పు కోసం ప్రజలు తనను గెలిపించాలి అని కోరారు. ఎమ్మెల్యే వెలగ పూడి వ్యాపారం ముసుగులో ప్రజల ఓట్లు కొనుగోలు చేసి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అన్నారు. ఆయన ఏనాడూ అసెంబ్లీ లో మాట్లాడడం చూడ లేదు అని ఎద్దేవా చేశారు.

తూర్పు నియోజక వర్గంలో 40 వేల వరకు కాపు ఓట్లు వున్నాయి అని ఆయన గుర్తు చేశారు. వంగ వీటి రంగా

హత్య కేసులో వెలగ పూడి ఎ -1 నిందితుడు అని, లిక్కర్ సిండికేట్ రారాజు వెలగ పూడి అని విమర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపిలో సామాజిక న్యాయం కోసం పోటీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పట్నం: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తాము అని సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన శుక్ర వారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ సమర శంఖం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చాను అని పేర్కొన్నారు. తీర ప్రాంతము ఎక్కువగా వున్న ఉత్తరాంధ్ర వెనుక బడి వుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రకటించారు. తమ పార్టీ జాతీయ గుర్తు సైకిల్ , రాష్ట్రంలో సైకిల్ పంపు తమ పార్టీ గుర్తుగా వుంది. విశాఖలో రుషి కొండ బోడి గుండు చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచు కుంటుంది.

సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో హిజ్రా ఏళ్లజీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారు. అసెంబ్లీ కొన్ని కులాలకే పరిమితం అయ్యింది అన్నారు. జాతీయ నేత బొట్టా మధు యాదవ్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం అజెండా గా ముందుకు వెళ్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలకు పోటీ చేస్తాం. విశాఖలో రైల్వే జోన్ ఇవ్వలేదు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారు అని మండి పడ్డారు. విశాఖకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. త్వరలోనే పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తాము అని తెలిపారు. ఉత్తరాంధ్ర ఇంఛార్జి, మహిళా అధ్యక్షురాలు జాలాది విజయ మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన, బడుగు, బలహీన వర్గాల , మైనార్టీ ప్రజల అభ్యున్నతి కోసం ఏ పి లో తొలి సారిగా పోటీ చేస్తున్నాము అని పేర్కొన్నారు. కాగా, తమ పార్టీ దివంగత నేత ములాయం సింగ్ యాదవ్ 1996 లో విశాఖ లోక్ సభకు పోటీ చేశారు అని గుర్తు చేశారు. అఖిలేష్ యాదవ్ ప్రధాని అయ్యేలా కృషి చేస్తాము అన్నారు. రాజధాని దిక్కు లేక రాష్ట్రము ఇబ్బందుల్లో పడింది అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ఇంఛార్జి జగ దీష్ , సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, సింహా చలం, జిల్లా ఉపాధ్యక్షురాలు రాధ, పలు జిల్లాల నేతలు చిరంజీవి, కృష్ణ, కరుణాకర్, శేషు కుమార్, సి హెచ్ రాజు, మురళి మోహన్, ఏళ్ళజీ, కే.విజయ లక్ష్మి, శరత్ బాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సమర శంఖం సభ జరిగింది.

# కట్టుదిట్టంగా పదో తరగతి పరీక్షలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 18వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి డబ్ల్యూఈబి ఎక్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లో తన ఛాంబర్ నుంచి నిర్వహించిన డబ్ల్యూ ఈ బి ఈ ఎక్స్ లో వివిధ శాఖల సిబ్బందితో పదో తరగతి పరీక్షలు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూఅనకాపల్లి జిల్లాలో 10 వ తరగతి పరీక్షలకు మొత్తం 21,259మంది హాజరుకానున్నారని, వీరిలో బాలురు 10,873మంది, బాలికలు 10,386 మంది రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు గా ఉన్నారని అలాగే ప్రైవేట్ విద్యార్థిని విద్యార్థులు మొత్తం సంఖ్య 2,324 మంది హాజరవుతున్నట్లు చెప్పారు. జిల్లాలో 108 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలు రోజుమార్చి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45కు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. అలాగే పరీక్ష సమయం పూర్తయిన పిదపే బయటకు వదలడం జరుగుతుందన్నారు. ఆలస్యంగా వచ్చిన వారిని కేంద్రంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. సరిగ్గా ఎన్నికల ముందు నిర్వహించే పదవతరగతి పరీక్షలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి ఎటువంటి పొరబాట్లు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

జిల్లాలో 108 పరీక్షా కేంద్రాలను ముందుగానే ఒకసారి తనిఖీ చేయాలని సూచిస్తూ, ఏమైనా లోటుపాట్లు ఉంటే ముందుగానే చక్కదిద్దాలన్నారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్ల వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలన్ని నో మొబైల్ జోన్లుగా ప్రకటించడం జరిగిందన్నారు. డిఇఓ సహా చీఫ్ సూపరింటెండెంట్ ఇతర అధికారులసైతం పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరములు తీసుకురావడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే దానికి బాధ్యులైనవారికి మూడేళ్లవరకు జైలుశిక్ష పడుతుందని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీటి వసతితోపాటు ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు, బీపీ, షుగర్ చెక్ చేసే పరికరాలు, అత్యవసర మందులతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఒకరు అందుబాటులో ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ చెప్పారు. మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు 5 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని ,స్క్వాడ్స్ ప్రతిరోజూ కేంద్రాలను తనిఖీ చేస్తాయన్నారు అలాగే సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పరీక్షల విధుల్లో ఉన్నవారు మినహా బయటి వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించరని, పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరయ్యేలా ఆర్ టిసి బస్సులు నడపాలని విద్యార్థులు హాల్ టిక్కెట్ తో ఉచితంగా ప్రయాణించేలా చూడాలన్నారు.

సమావేశంలో జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, డి ఆర్ ఓ దయానిధి, ఆర్ డి ఓ అనకాపల్లి, ఆర్ డి ఓ నర్సీపట్నం, డిఎంహెచ్ వో డాక్టర్ హేమంత్, రవాణా ఇంఛార్జి కమిషనర్ ప్రకాష్, ,జిల్లా ప్రజా రవాణా అధికారి సుజాత, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శిరిషారాణి,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాంగం

| శనివారం 16-03-2024 |
|---|
| శోభకృత్ నామ సంవత్సరము |
| ఉత్తరాయణం ,శిశిర ఋతువు |
| ఫాల్గుణమాసం |

| | |
|---|---|
| తిథి | : శు. సప్తమి రా. 02.40 |
| నక్షత్రం | : రోహిణి రా. 09.07 |
| వర్జ్యం | : ప. 01.13 ల 02.47 |

## 17వ తేదీన జరిగే గ్రూప్-1 పరీక్షలకు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 17వ తేదీన జిల్లాలో గ్రూప్-1 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ లైజాన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను కోరారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు నియమితులైన లైజాన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో డిఆర్ఓ తిప్పేనాయక్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ ఆదివారం నాడు నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో మొత్తం 6,843 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థ లో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, సమన్వయం కొరకు 11 మంది జిల్లా అధికారులు లైజన్ అధికారులుగా వ్యవహరిస్తారని, మరో ముగ్గురు తహశిల్దారులు సహకరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు, సదుపాయాలను చీఫ్ సూపరింటెండ్లు చేపట్టాలని, పరీక్షల నిర్వహణపై ఎపిపిఎస్సి జారీ చేసిన సూచనలను ఇన్విజిలేటర్లు అందరికీ ముందుగా అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స పోస్ట్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు, పరీక్షా సమయంలో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించాలని ఈపిడిసిఎల్ అధికారులను, ఎస్కార్టు, భద్రతా ఏర్పాటల కొరకు పోలీస్ శాఖను ఆయన కోరారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు వీలుగా తగిన సంఖ్యలో బస్సు సర్వీసులు నిర్వహించాలని ఆర్టిసి అధికారులను కోరారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చీఫ్ సూపరింటెండెంట్ తప్ప మరేవ్వరూ పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్లు గాని, ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించడం నిషేధమని తెలిపారు.

అనంతరం ఎపిపిఎస్సి అసిస్టెంట్ సెక్రటరీ వసంత కుమార్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో లైజాన్ ఆఫీసర్లు వ్యవసాయశాఖ జేడి ఎన్.విజయకుమార్, పశుసంవర్ధక శాఖ జేడి సూర్యప్రకాషరావు, డ్వామాపిడి పి.వెంకటలక్ష్మి, జియం-డిఐసి టి.మురళి, ఆర్టిసి ఆర్ఎం శ్రీనివాసరావు, చీఫ్ సూపరింటెండెంట్లు, తహశిల్దారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిన ఈడీ

వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తోంది. రాజకీయంగా కేసీఆర్, భారాసను బలి చేయడానికి నరేంద్రమోదీ కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారు. ఇదో విఫలప్రయత్నం. ఎట్టి పరిస్థితుల్లో మా పార్టీ నేతలు ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు. దీనిపై ప్రజాక్షేత్రంలో రాజకీయంగానే ఎదుర్కొంటాం. చట్ట పరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ఎమ్మెల్సీ కవితకు భారాస పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుంది" అని మాజీ మంత్రి, భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

## వైసీపీలోకి ముద్రగడ - కీలక బాధ్యతలు ఇచ్చారా ?

నేత ముద్రగడ వైసీపీలో జాయిన్ అయ్యారు. తన కుమారుడు గిరితో పాటుగా ముఖ్య అనుచరులతో కలిసి తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వచ్చారు. సీఎం జగన్ పార్టీ కండువా కప్పి ముద్రగడను పార్టీలోకి ఆహ్వానించారు. ముద్రగడ 1978 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. కాంగ్రెస్, టీడీపీలోనూ గోదావరి జిల్లాల్లో క్రియాశీలకంగా పని చేసారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా ముద్రగడ పని చేసారు. 1999లో కాకినాడ ఎంపీగా టీడీపీ నుంచి గెలుపొందారు. కాంగ్రెస్, టీడీపీలోనూ మంత్రిగా వ్యవహరించారు. చంద్రబాబు హాయంలో కాపు రిజర్వేషన్ కోసం ముద్రగడ పోరాటం చేసారు. ఆ తరువాత కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**మారుతున్న లెక్కలు**

కొద్ది రోజుల క్రితం ముద్రగడను తమ పార్టీలోకి రావాలని జనసేన నేతలు ఆహ్వానించారు. పవన్ కల్యాణ్ స్వయంగా వచ్చి ముద్రగడను ఆహ్వానిస్తారనే ప్రచారం సాగింది. కానీ, పవన్ రాకపోవటంతో ముద్రగడ తన నిర్ణయం మార్చుకున్నారు. వైసీపీ నుంచి ఆహ్వానం రావటంతో జగన్ కు మద్దతుగా పని చేయాలని నిర్ణయించారు. అయితే, ఈ ఎన్నికల్లో ముద్రగడ పోటీ చేయటం లేదు. ఎలాంటి కండీషన్లు లేకుండానే వైసీపీలో చేరినట్లు ముద్రగడ వెల్లడించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అక్కడ టీడీపీ ఇంచార్జ్ వర్మ మద్దతు దారులు ఈ ప్రకటనతో నిరసనలకు దిగారు. వర్మ పోటీలో ఉండాలని నినదించారు. అక్కడ వైసీపీ నుంచి వంగా గీత పోటీలో ఉన్నారు.

**కీలక బాధ్యతలు**

ముద్రగడకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. వైసీపీ తరపున గోదావరి జిల్లాల్లో ప్రచార బాధ్యతలు నిర్వహించనున్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ముద్రగడ క్రియాశీలకంగా వ్యవహరించనున్నారు. పవన్ పోటీ చేట్కస్తున్న పిఠాపురంలో ముద్రగడ ఎలాంటి పాత్ర పోషిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సుమచిత స్థానం కల్పిస్తామని ముద్రగడకు హామీ దక్కింది. పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ కేటాయించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. గోదావరి జిల్లాల్లో మరి కొంత మంది నేతలు వైసీపీలో చేరుతారనే ప్రచారం సాగుతోంది. దీంతో..ఇప్పుడు గోదావరి జిల్లాల్లో ముద్రగడ వైసీపీలో చేరికతో జిల్లాలో ఎన్నికల సమయంలో సమీకరణాలు ఎలాంటి టర్న్ తీసుకుంటాయనేది ఇప్పుడు మరింత ఉత్కంఠ పెంచుతోంది.

## నేడు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్

పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

## జగనన్నా.. అంతఃకరణశుద్ధి అంటే అర్థం తెలుసా?: సునీత

ఆ బహుమతి అందుకోండి.

**మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి**

పదేపదే మాపై ఆరోపణలు చేయడానికి మీకు సిగ్గుగా లేదా? సాక్షి పత్రికలో మాపై నిందలు వేస్తూ వార్తలు రాస్తున్నారు. సాక్షి ఛైర్‌పర్సన్ భారతికి ఓ విన్నపం.. మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి. ఆధారాలు ఉండీ పోలీసులకు ఇవ్వకపోవడం నేరం. అన్నం పెట్టిన చేతిని నరకడం.. వ్యక్తిత్వం మీద బురద జల్లడం దారుణం. మాపై నిందలు వేసినా.. సీతాదేవిలా నిర్దోషిత్వం నిరూపించుకుంటాం. మీ కోసం నిరంతరం పని చేసిన వివేకాను మర్చిపోయారా? తండ్రిపోయిన బాధలో తల్లడిల్లుతున్న కుమార్తె ఒకవైపు ఉన్నారు.. చంపినవాళ్లు, చంపించినవాళ్లు, వాళ్లను కాపాడుతున్న వాళ్లు మరోవైపు ఉన్నారు. ప్రజలారా.. మీరు ఎటువైపు ఉంటారు? దిగ్భ్రాంతిలో ఉండిపోతారా? మీకు స్పందించే అవకాశం వచ్చింది.. స్పందించండి. వైకాపా పునాదులు వివేకా, కోడికత్తి శ్రీను రక్తంలో ఉన్నాయి. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీ భవిష్యత్ కోసం బయటకు రండి. రాకపోతే ఆ పాపం మీకు చుట్టుకుంటుంది" అని సునీత వ్యాఖ్యానించారు.

## ఏయూ సిబ్‌లో నూతన సదుపాయాలు కల్పన

విద్యార్థులు విభాగంలో నవతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సిబ్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ సారాబంధి, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ కంటి హాస్పిటల్ వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు

అధ్యక్షులు, లయన్ మాణిక్యాలరావు, లయన్ వి శ్రీనివాస రావు, గవర్నమెంట్ కంటి హాస్పిటల్ నుంచి డా. మనోజ్ కుమార్, డా . స్నేహ, డా.రిషిత, ఆర్. వసంత్ కృష్ణ, నజీర్, యోగేస్వరి, విల్సన్, సాల్మన్, వాహిని, గ్రామ పెద్ద పెంటయ్య గారు, డాన్ ఫౌండేషన్ (కోస్టల్ ) నుంచి యన్. ధనలక్ష్మి, కోఆర్డినేటర్, ముత్యాలమ్మ, ధన, కుమారి, సత్య, రమణ కుమారి, పుష్ప లీటర్లు, దేవి మొదలగు వారు పాల్గొన్నారు.

## వైకాపా ఎంపీ అభ్యర్థి కార్యాలయం ప్రారంభం

తన అజెండాగా భావించి ముందుకు వెళ్తానని, రెండుసార్లు ఈ ప్రాంతానికి ఎంపీగా చేసిన తనను మళ్ళీ గెలిపిస్తే మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఝాన్సీ హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎందుకు ప్రైవేటీకరిస్తున్నారో జతకటిన మూడు పార్టీలు ప్రజలకు వివరణ ఇవ్వాలని ఝాన్సీ డిమాండ్ చేశారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గర్జన 41 ఏళ్ల రాజకీయ చరిత్రలో బీసీ మహిళకు అవకాశం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో జాతీయ ప్రాంతీయ పార్టీలు ఎప్పుడు చేయలేనంత అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర నాయకులకు పెద్దదిక్కుగా నిలబడ్డారని, తన తండ్రి మరణించిన తర్వాత, మళ్లీ రాజకీయంగా తమ కుటుంబం ఎదగడానికి, తనను ఈ స్థాయికి తీసుకురావడానికి బొత్స సత్యనారాయణ కృషి ఎంతో ఉందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. షిప్ యార్డ్ ను ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన వచ్చినపుడు బొత్స ఝాన్సీ అందుకు అడ్డుపడి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తో మాట్లాడి, షిప్ యార్డ్ ప్రైవేట్ పరం కాకుండా కార్మికులకు అండగా నిలబడ్డారని అమర్నాథ్ చెప్పారు. విజయవంతంగా, రెండుసార్లు ఎంపీగా విజయం సాధించిన బొత్స ఝాన్సీ ని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమర్నాథ్ చెప్పారు. ఉత్తరాంధ్రకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన విపక్షాలకు ఎప్పుడు రాలేదని ఇవి జగన్మోహన్ రెడ్డి వలన మాత్రమే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు విశాఖ దిక్సూచి కాబోతోందని , రెండోసారి కూడా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఆయన విశాఖ నుంచే ప్రమాణ స్వీకారం చేస్తారని, తద్వారా విశాఖ రూపురేఖలు మారుతాయి అని అమర్నాథ్ చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకించింది వైసీపీ అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. కానీ ఈ ప్రైవేటీకరణ అంశాన్ని వైసిపి పై నెట్టేయాలన్న ఆలోచనలో ఆ మూడు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ విషయంలో ఈ మూడు పార్టీల వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. నీతి నిజాయితీలతో పరిపాలించిన జగన్మోహన్ రెడ్డి విజయం సాధిస్తారని ధర్మమే గెలుస్తుందని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాసు, విశాఖ ఎంపీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర ,నగర మేయర్ హరి వెంకట్ కుమారి, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, అవంతి శ్రీనివాస్, కారుబండి శ్రీనివాస్, వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లు పిన్నింటి వరలక్ష్మి,, బాలరాజు, తైనాల కుమార్, వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, విశాఖపట్నం ఉత్తరాంధ్ర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అడ్డాల కృపా జ్యోతి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 16-03-2024


## వీణ గురించి....

వైదిక ఋషి యాజ్ఞవల్క్యుడు 'వీణ యొక్క గొప్పతనాన్ని గూర్చి చెబుతూ- "వీణ వాయించడంలో నైపుణ్యం కలవారు, శ్రుతి వైవిధ్యాలలో నిపుణులు, తాళంలో ప్రావీణ్యం కలవారు, ప్రయత్నం లేకుండా మోక్షాన్ని పొందుతారు." అని అంటారు, తీగ వాయిద్యాలలో అత్యుత్తమమైన వీణ అంత గొప్పది!

తెలుగు సినిమా స్వర్ణయుగ కాలంలో వీణపాటలది ప్రత్యేక స్థానం! సంగీతంలో ప్రవేశంతో పాటు, సంగీత సాహిత్యాల్లో చక్కని అభిరుచిని కలిగి ఉండడం, శ్రావ్యంగా పాడగలిగి, మెండుగా సరస్వతి కటాక్షాన్ని, లక్ష్మీ కళను కలిగి, చక్కని సంస్కారానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండడం, వంటివి అలనాటి కథానాయిక పాత్రలకు కావలసిన ప్రధాన లక్షణాలుగా ఉండేవి!

"మీటితే మోగేది రాగం ఎదమాటుగా పెరిగేది అనురాగం" అంటూ అనురాగమొలికించినా, "పాడమని నన్నడగ తగునా పదుగురెదుటా పాడనా" అంటూ అలకలొలికించినా, " ఈ వీణకు శృతిలేదు, ఎందరికో హృదయం లేదు" అంటూ భరింపరాని క్షోభను, మూగ వేదనను పాట ద్వారా పంచుకున్నా, "సఖియా వివరించవే వగలెరిగిన చెలునికి నా కథా" అంటూ విరహ వేదనను ఏకరువు పెట్టినా, " పాడెద నీ నామమే" అంటూ పెళ్ళి చూపుల్లో కాబోయే వాడితో పాటు ఇతర అతిధులను కూడా అమితంగా అలరించినా, " తిరుమల తిరుపతి వెంకటేశ్వరా" అంటూ భక్తి రసమొలికించినా, ఇలా సందర్భమేదైనప్పటికి అలనాటి చిత్రాల్లో కథానాయిక పాడే ఓ వీణపాట ఉండాల్సిందే! అంతేనా, వీణ తీసుకుని కథానాయిక తీగెలను సవరించడమే తడవుగా, ప్రేక్షకులు కుర్చీలకు అంటుకుపోయేవారు, మంత్రముగ్ధులై వినేవారు!

ఇక గంభీరంగా, వయ్యారంగా మోగే వీణానాదానికి సరిజోడంటే మన తెనుగింటి కోయిల సుశీలమ్మే! ఖంగుమనే తన తియ్యని మెటాలిక్ వాయిస్‌కి తేనెలద్ది ఆవిడ వీణానాదంతో జుగల్బందీ చేస్తే కురిసేది అమృత వర్షమే! "మదిలో వీణలు మ్రోగే" అంటూ సుశీలమ్మ గొంతెత్తి పాట అందుకోవడమే తరవాయి, శ్రోతల మదిలో వీణలు ఝుణఝుణా మోగనారంభిస్తాయి! వేయెందుకు, సుశీలమ్మ ,వీణ మేడ్ ఫర్ ఈచ్ అదర్ అనేవారు! అందుకేనేమో, ఇతర గాయక, గాయనీమణులు పాడిన కొన్ని చక్కని వీణ పాటలు ఉన్నప్పటికీ, తెలుగు సినిమాల్లో తొంభై శాతం వీణ పాటలు సుశీలమ్మ పాడినవే!

## ఓటర్ల పండగకు ఆహ్వానం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రానున్న సాదారణ ఎన్నికల ప్రజాస్వామ్య ఓటర్ల పండగకు అందరూ ఆహ్వానితులే అని, ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఓటర్లను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి వచ్చిన పది రకాల గోడ పత్రికలను శుక్రవారం కలెక్టర్ చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ ధృడమైన, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఓటరు ఓటింగ్ లో పాల్గొనాలని అన్ని వర్గాల వారిని విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా యువత, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఓటింగ్ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్ని వర్గాల మహిళా పురుష ఓటర్లు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ గోడ పత్రికలను అన్ని బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్ళలో ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి వివిఎస్ శర్మను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎస్డిసి భవాని తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. CPMGSUWATENGG 2024002, తేదీ. 09.03.2024

**పని పేరు:** విశాఖపట్నం, వైశాఖీ రైల్ కాలనీ వద్ద టైపు-V క్వార్టర్స్ (స్టిల్ట్+4) ఫ్లోర్ నిర్మించుట.

**సుమారు పని విలువ:** ₹ 5,76,65,595.69. బయానా: ₹ 4,38,300/-, పని పూర్తి చేయు కాలం: 10 నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 01.04.2024న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. ఈ టెండరునకు ఏదైనా మార్పులు/సవరణ జారీ చేయబడినదేమో తెలుసు కొనుటకు టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వైబ్‌సైట్ మరొకసారి చూడవలసినదిగా టెండరుదారులను కోరుచున్నాము. టెండరుదారులు/బిడ్డర్లు క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్ నందు తప్పక నమోదు చేసుకుని ఉండాలి. రిజిస్టర్ట్ టెండరుదారు/బిడ్డరు మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గొనవలెను.

టెండరుదారుల సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు సమ్మతించినట్లు నిశ్చయపరచాలి.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (GSU), వాల్తేరు

PR-1174/O/23-24


## విద్యార్థులు మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాష కోరారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. అభిషేక్ అదేశముల మేరకు పాడేరు మండలం కంధమామిడి GTWA (GIRLS) హై స్కూల్ నందు నిర్వహించిన మెడికల్ క్యాంపులో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఈ మెడికల్ క్యాంపులలో సికిల్ సెల్ టెస్ట్, రక్తపరిక్షలు, చర్మవ్యాధి నిపుణులచేత చర్మవ్యాధి సంబంధిత పరిక్షలు, కంటి పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భారతీయ విజ్ఞాన కేంద్రంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వారు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం , ట్రైనింగ్ సెంటర్ నందు వరల్డ్ కిడ్నీడే వేడుకలు నిర్వహించి కిడ్నీ సంబంధిత వ్యాధులు, వాటి నివారణకు తగు జాగ్రత్తలు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు కిడ్నీపని తీరుకు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు

ఈ వైద్యశిబిరాలలో గవర్నమెంట్ హాస్పటల్ సూపరిండేంట్ డా. విశ్వామిత్ర, విస్తరణ అధికారి లక్ష్మణ్, ఏటీడబ్యూఓ రజని, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపులకు తీరని అన్యాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని పార్టీలు కాపులకు తీరని అన్యాయం చేస్తూన్నాయని కాపుసేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు బి.ఎన్.మూర్తి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాన పార్టీలు ఎప్పుడూ కాపులను అణగదొక్కాలనే ధోరణితోనే వ్యవహరించడం బాధాకరమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఒక్క సీటు కూడా కాపులకు కేటాయించకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. సంఖ్యాపరంగా బలంగా ఉన్న కాపులకు అన్ని పార్టీలూ తగిన గుర్తింపు ఇవ్వాల్సిందేనని పట్టుపట్టారు. పొత్తుల నెపంతో పబ్బం గడుపుకోవాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో మిగిలిన పార్టీలు కాపులకు కేటాయించిన సీట్లను ప్రస్తావించారు. మరి... టీడీపీ కాపులకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ జిల్లా కాపులకు అత్యంత బలమైనదని చెప్పారు. గతంలో కూడా పీఆర్పీ సమయంలో ఈ జిల్లాలో గెలిచిన నాలుగు స్థానాలూ కాపులేనని గుర్తుచేశారు. విశాఖ ఎంపీ స్థానంలో ఐదు లక్షల పైబడి మా సామాజిక ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే అనకాపల్లి ఎంపీ స్థానంలో కూడా గతంలో గుడివాడ గురునాథ్ రావు, గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్ గెలిచిన విషయాన్ని మర్చిపోవద్దని హితవు పలికారు. ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కచ్చితంగా కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనన్నారు. మరోసారి పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎక్కువసార్లు కాపులు గెలిచారని గుర్తు చేశారు .కాపులను బీసీ లో చేరుస్తామని హామీ ఇస్తూ అన్ని పార్టీలు వారి వారి మేనిఫెస్టోలో పొందుపరచాలని అలా చేసిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీవీవి. సత్యనారాయణ, టి. చంద్రమౌళీశ్వరరావు, దాసరి రాధాకృష్ణ, లంకా భాస్కరరావు, మద్దింశెట్టి సురేష్, ఎర్రంశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసనాసామర్థ్యాలు పరిశీలన



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో కె.జీ.బీ.వీ పాఠశాలలో విద్యార్థుల అభ్యసనాసామర్ధ్యాలను ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో లిప్ పరిశీలనా బృందం శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించినట్లు మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తెలియజేశారు. సబ్జెక్ట్ విషయనిపుణులు చే చిన్నారుల అభ్యసనాసామర్ధ్యాలు ను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా సాధనాపీరియడ్లు ఎలా బోధిస్తున్నారో పరిశీలించారు. దీనికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం ఇప్పటివరకూ వారు సాధించిన ప్రగతిని నేరుగా చిన్నారుల వద్దకు వెళ్ళి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సలీమా, నాగలక్ష్మి, సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్ లు రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి పరుచూరి భాస్కర్ రావు రాజీనామా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు రాజీనామా చేశారు. శుక్రవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన తన మనోభావాలను పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 నుండి అనకాపల్లిలో రాజకీయపరంగా అందరితోని కలిసి మెలిసి ఉంటున్నాను అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షి తుడిని పార్టీలో చేరానని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు అనకాపల్లిలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి ఐదేళ్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. అందుకు ఫలితంగా ఎన్నికల్లో జనసేన పార్టీ అసెంబ్లీ సీటు అనకాపల్లికి కేటాయించారు అన్నారు. ఇది ఎంతో ఆనందం కలిగించిందని, తనకు సీటు వస్తుందని ఆశించానని, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు సీటు ప్రకటించినప్పటికీ డీలాపడకుండా, రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపి జనసేన పార్టీ శ్రేణులు రామకృష్ణ గెలుపుకు కృషి చేయాలని కోరమన్నారు. అయితే ఇటీ వల విజయవాడలో పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు వెళ్ళగా 16 రోజులు ఆయన పిలుపు కోసం నిరీక్షించిన కనీసం కలిసే అవకాశాన్ని కల్పించలేదన్నారు. తన బాధను భావాలను చెప్పేందుకు ఆయన అపాయింట్మెంట్ ఇవ్వకపోవడంతో మనస్థాపానికి చెంది ఈరోజు రాజీనామా చేస్తున్నానని సంబంధిత లేఖను పార్టీ అధినాయకత్వాన్ని పంపు తున్నట్టు పాత్రికేయులకు చూపిం చారు. తనకు అవకాశం లేదు. కనీసం నియోజకవర్గంలోని ఇన్చార్జిలకైనా మాట్లాడే అవకాశం కల్పించి వారి మనోభావాలను గుర్తించాలని కోరారు. పార్టీకి అహర్నిశలు పనిచేసే కార్యకర్తలకు విలువ లేకుండా పార్టీ ఇచ్చినందుకు పనిచేసే కొందరి మాటలతో విలువ ఇవ్వడం కూడా బాధ కలిగించింది అన్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటారని, భవిష్యత్తులో శ్రేయో భిలాషులు కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు భవిష్యత్ కార్యాచరణ తెలుపుతానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన బదులిచ్చారు.

## లైసెన్సులు కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఆయుధ లైసెన్సులు కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఆదేశించారు.

శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఛాంబరులో ఆయుధ స్క్రుటినీ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.సతీష్ కుమార్ లతో కూడిన ఈ ద్విసభ్య కమిటీ రానున్న ఎన్నికల సందర్భంగా జిల్లా లైసెన్సు ఆయుధ నియంత్రణ అంశంపై సమీక్షించి, ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆయుధ డిపాజిటింగ్ నుండి మినహాయింపు కోరుతూ అందిన ధరఖాస్తులను పరిశీలించారు. మినహాయింపు కోరుతూ మొత్తం 39 ధరఖాస్తులు కమిటీకి అందగా, వీటిలో 33 ఆయుధాలు బ్యాంకు సెక్యూరిటీ, 3 ఆయుధాలు పరిశ్రమల సెక్యూరిటీ అవసరాలు, 2 ఆయుధాలు క్రీడల వినియోగం కొరకు రైఫిల్ అసోసియేషన్ నుండి అందిన 32 ధరఖాస్తులకు సంబంధించి ఆయుధాలకు కమిటీ మినహాయింపు జారీ చేసింది. వ్యక్తి గత అవసరాల కొరకు అందిన ఒక ధరఖాస్తును తిరస్కరించింది. ఈ సమావేశంలో డిఆర్ఓ డా.డి.తిప్పేనాయక్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్టు, ఇతర అంశాలపై సూర్యాబాగ్ లోని జోన్ - 4 కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ బాధ్యులకు శుక్రవారం ఒక్క రోజు శిక్షణ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు మార్గనిర్దేశకాలు జారీ చేశారు. తూర్పు నియోజవర్గ పరిధిలో పని చేసే ఎంసీసీ(మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్టు), ఎఫ్.ఎస్.టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీం), ఎస్.ఎస్.టి (స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీఎస్టీ (వీడియో సర్వేయలెన్స్ టీం), వీవీటి (వీడియో వ్యూయింగ్ టీం) అధికార బృందాల సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులంతా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా, నగదు తరలించినా, తాయిలాలు పంచినా గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ జరిగే సంఘటలకు సంబంధించి నివేదికలు ఇవ్వాలని చెప్పారు. నగదు తరలింపు, మద్యం పంపిణీ, రాజకీయ సమావేశాలు, ర్యాలీలు, ఇతర కార్యకలాపాలపై సంబంధిత టీం సభ్యులు నిఘా ఉంచాలని సూచించారు. అవసరమైన చోట్ల చెక్ పోస్టులు పెట్టాలని, తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో పని చేసే అధికారిక బృందాల సభ్యులు సమన్వయం వహించి పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జేసీ సూచించారు.

సదస్సులో రెవెన్యూ, పోలీసు, జీవీఎంసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే విధిగా నియమావళిని అమలు చేయాలని ఈ ఆర్ ఓ మనోరమ ఆదేశించారు.శుక్రవారం నాడు నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి మండల తాశీల్దార్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారులు, పోలీస్ అధికారులతో అమె మాట్లాడారు. ఎటువంటి ఉల్లంఘటనలకు అవకాశం లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయం, ప్రాంగణాల్లో ఉన్న ఫోటోలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రచార సామగ్రి, హోర్డింగ్‌లను కూడా 48 గంటల్లోగా తొలగించాలని సూచించారు. ఎన్నిక నియమావళి ప్రకారం అధికారులు విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో తాశీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపిడిఓ అప్పలనాయుడు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ సమయంలో జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడం ఎలాగ!



అందమైన నల్లటి జుట్టు, ప్రతి అమ్మాయికి కల. ఆడవాళ్లందరి బలహీనత జుట్టు! చాలా మంది పొడవాటి జుట్టును ఇష్టపడతారు. కానీ సమయాభావం వల్ల వెంట్రుకలను సంరక్షించుకోవడం జరగకపోవడంతో ఒత్తైన పొడవాటి జుట్టు కల కలగానే మిగిలిపోయింది. పొడవాటి జుట్టుకు అదనపు జాగ్రత్త అవసరం. కొన్ని హెూం రెమెడీస్‌ని అనుసరించడం ద్వారా మీరు మీ జుట్టును ఏ సమయంలోనైనా పొడవుగా పెంచుకోవచ్చు. ఎలాంటి నియమాలు పాటించాలో చూడండి.

**1) జుట్టు పెరుగుదలకు స్కాల్ప్ మసాజ్:** జుట్టు పెరగడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి ఖరీదైన ఉత్పత్తులను ఉపయోగించాలని చాలా మంది అనుకుంటారు. ఇది చాలా తప్పు ఆలోచన! మార్కెట్‌లోని ఖరీదైన ఉత్పత్తులు జుట్టును బాగా ఉంచడానికి లేదా పెరగడానికి పని చేయవు! అలా కాకుండా జుట్టు పెరగాలంటే కొన్ని పద్ధతులను తెలుసుకోవాలి. చెట్టు పెరగడానికి మంచి నేల అవసరం అయినట్లే, జుట్టు ఆరోగ్యంగా ఉండకపోతే జుట్టు పెరగదు. కాబట్టి శిరోజాలు ఆరోగ్యంగా ఉండాలంటే మసాజ్ చేయడం చాలా ముఖ్యం. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి సులభమైన మార్గం స్కాల్ప్ మసాజ్. ఇది మీ తలకు రక్త ప్రసరణను పెంచుతుంది, జుట్టు మూలాలను బలపరుస్తుంది. మీరు ఆయిల్ మసాజ్ చేయవచ్చు. నూనె జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడుతుంది.

**2) గుడ్డుతో హెయిర్ మాస్క్:** గుడ్లలో లెసిథిన్ మరియు ప్రొటీన్లు ఉంటాయి, ఇవి జుట్టును బలపరుస్తాయి, పోషణను అందిస్తాయి మరియు దెబ్బతిన్న జుట్టును బాగు చేస్తాయి. జుట్టు బలంగా లేకుంటే ఎప్పటికీ పెరగదు. కాబట్టి జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్డు మాస్క్ గ్రేట్ గా పని చేస్తుంది.

రెండు గుడ్లు తీసుకుని వాటిని రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపాలి. మిశ్రమానికి అర కప్పు నీరు కలపండి. పొడి జుట్టు మీద మాస్క్ ను అప్లై చేయాలి మరియు 30 నిమిషాలు వదిలివేయండి. తర్వాత మంచి షాంపూతో కడగాలి, అయితే కండీషనర్ వర్తించండి.

**3) మీ జుట్టును చల్లటి నీటితో కడగాలి:** వేడి నీళ్ల వల్ల జుట్టు పొడిబారేలా చేస్తుంది. కాబట్టి మీ జుట్టును ఎల్లప్పుడూ చల్లటి నీటితో కడగాలి. ఇది జుట్టును కూడా స్ట్రెయిట్ చేస్తుంది.

**4) ఆముదం:** జుట్టు పెరుగుదలకు ఆముదం మిశ్రమం. ఆముదం నూనెలో యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇది జుట్టు రాలడానికి ప్రధాన కారణమైన స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారిస్తుంది. ఆముదం నూనెలో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, ప్రొటీన్లు మరియు జుట్టును తేమగా ఉంచే ఇతర పదార్థాలు ఉన్నాయి. ఆముదం నూనెను జుట్టు మూలాలపై మసాజ్ చేయడం వల్ల జుట్టు సులభంగా పెరుగుతుంది.

**5) జుట్టుకు ఎక్కువ వేడిని కలిగించకండి:** మనం జుట్టును ఆరబెట్టడానికి లేదా స్టైల్ చేయడానికి హెయిర్ డ్రైయర్‌లు, స్ట్రెయిట్‌నర్‌లు, రంగులను ఉపయోగిస్తాము. ఈ ఎలక్ట్రానిక్‌లను ఉపయోగించడం వల్ల జుట్టు తీవ్రంగా దెబ్బతింటుంది, జుట్టు పెరుగుదల తగ్గుతుంది.

**6) షాంపూ ఎక్కువ వద్దు:** మీరు ఎక్కువగా షాంపూ చేస్తే, మీ జుట్టు పొడిగా మరియు విరిగిపోతుంది. జుట్టు యొక్క సహజ తేమ పోతుంది. జుట్టులో పోషకాలు తగ్గిపోతే జుట్టు పెరగదు.

**7) ధూమపానానికి దూరంగా ఉండండి:** ధూమపానం ఆరోగ్యానికే కాదు జుట్టుకు కూడా హానికరం. ధూమపానం వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్ జుట్టు పెరుగుదలను నిరోధిస్తాయి.

**8) ఒత్తిడి లేకుండా ఉండండి :** అధిక ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి జుట్టు పెరగడానికి ఒత్తిడి లేకుండా ఉండటానికి ప్రయత్నించండి.

**9) చిక్కుపడనివ్వకండి:** జుట్టు చిక్కులు చాలా సాధారణమైనవి. కానీ ఈ చిక్కు జుట్టును డ్యామేజ్ చేస్తుంది. చిక్కు లేకుండా జుట్టును ఎప్పటికప్పుడు దువ్వండి, అది జుట్టు యొక్క మూలాలను వదులుతుంది, జుట్టు రాలడం కూడా సంభవించవచ్చు.కాబట్టి, ఎప్పటికప్పుడు చిక్కు విడిపించండి. అలాగే మీ జుట్టును ఆరబెట్టడానికి మృదువైన టవల్ ఉపయోగించండి.

**సరైన ఆహారం తీసుకోండి.** పొడవాటి, బలమైన జుట్టు కలిగి ఉండటం అనేది మీరు మీ జుట్టుపై ఉంచే ఉత్పత్తులపై మాత్రమే ఆధారపడి ఉండదుబీ ఇది మీరు మీ శరీరంలో ఉంచిన వాటిపై కూడా ఆధారపడి ఉంటుంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, మీరు లోపలి నుండి జుట్టును 'ఫీడ్' చేయాలి" .అందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**సిల్క్ పిల్లోకేస్ మీద పడుకోండి.** రాత్రిపూట మెరుగైన జుట్టును పొందడం సాధ్యమవుతుంది - మీకు కావలసిందల్లా మీ పిల్లోకేస్‌ని మార్చడం మరియు పట్టు యొక్క జుట్టు-ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందడం. "వెంట్రుకలపై పట్టు తేలికగా ఉంటుంది - చిక్కులు మరియు విరిగిపోకుండా ఇది సహాయపడుతుంది".

# దానిమ్మ తొక్కలను ఎండబెట్టి ఉపయోగిస్తే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



దానిమ్మ తొక్కలు తీసాక చాలామంది వాటిని పడేస్తుంటారు. అయితే అవి ఆయుర్వేద వైద్యంలో వివిధ ఆరోగ్య-సౌందర్య ప్రయోజనాల కోసం క్రమం తప్పకుండా ఉపయోగించబడుతున్నాయి. దానిమ్మ తొక్కలుతో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. దానిమ్మ రసం కంటే దానిమ్మ తొక్కలులో 50 శాతం ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. దానిమ్మ తొక్కలను తీసి 2 లేదా 3 రోజులు నేరుగా సూర్యకాంతి ఉన్న కిటికీ దగ్గర ఉంచండి.

ఎండిన దానిమ్మ తొక్కలను బ్లెండర్ లేదా ఫుడ్ ప్రాసెసర్‌లో వేసి మెత్తగా మెత్తగా రుబ్బుకోవాలి. ఈ దానిమ్మ పొడిని గది ఉష్ణోగ్రత వద్ద గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ దానిమ్మ పొడి కొన్ని చర్మ పరిస్థితులకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

దానిమ్మ తొక్కలు గుండె జబ్బులు-మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలను అడ్డుకుంటాయి.

దానిమ్మ తొక్కల చూర్ణంతో మెదడు పనితీరును మెరుగుపరచవచ్చు. దానిమ్మ తొక్కలలో పునికాలాగిన్ అనే పాలీఫెనాల్ అధిక మొత్తంలో ఉంటుంది, ఇది క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. దంత ఆరోగ్యాన్ని, గొంతు నొప్పిని తగ్గించడానికి, రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సకు దానిమ్మ తొక్కలు సహాయపడుతాయి.

# అత్తిపండ్లను తింటే కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయా..?





అత్తిపండ్లు ఆరోగ్యానికి మంచివే. కానీ అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లుగా అత్తిపండ్లను ఎక్కువగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదు. వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళు ఏర్పడతాయని నిపుణులు అంటున్నారు. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఫలితంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం పెరుగుతుంది.

అలాగే అత్తిపండ్లను అధికంగా తీసుకోవడం వల్ల మైగ్రేన్ సమస్య ఎదురవుతుంది. ఎండిన అత్తి పండ్లలో సల్ఫేట్ పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఇలా సల్ఫైడ్ అధికంగా ఉండే ఆహారాలను ఎక్కువగా తినడం మైగ్రేన్ కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఈ అత్తిపండ్లను అతిగా తింటే కడుపు నొప్పి సమస్య కూడా రావచ్చు. ఎక్కువ మొత్తంలో అత్తిపండ్లను తింటే జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం పడి, కడుపునొప్పి వస్తుంది. ఈ క్రమంలోనే మీకు అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలు కూడా ఎదురవుతాయి.

అత్తి పండ్లను ఎక్కువగా తినడం దంతాలకు కూడా హానికరం. ఈ క్రమంలో మీ దంతాలు పుచ్చిపోతాయి. అత్తిపండ్లలో అధికంగా ఉండే చక్కెర పంటి నొప్పి, దంతక్షయం వంటి సమస్యలను దారితీస్తుంది.

అత్తిపండ్లు మధుమేహంతో బాధపడేవారి ఆరోగ్యానికి మంచివే. కానీ పరిమితి దాటి తింటే రక్తంలో షుగర్ లెవెల్స్‌ని పెంచుతాయి. ఈ కారణంగా అత్తిపండ్లను పరిమితిగా తీసుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# మీరు ఒత్తిడితో పోరాడుతున్నారా..?

మీరు ముఖ్యమైన పనులు, పనికి ప్రాధాన్యత ఇవ్వాలనేది నిజమే అయినప్పటికీ, మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం కూడా అంతే ముఖ్యం. సరైన షెడ్యూల్‌ను రూపొందించుకోవడం కూడా సాధ్యమవుతుంది. కానీ ఆచరణాత్మకంగా ఉండటం ముఖ్యం. మీరు చాలా ముఖ్యమైనవిగా భావించే పనులకు రోజులో ఎక్కువ సమయం ఇవ్వండి. ఇంట్లో గడుపుతూ ఆఫీసు పనులు చెడిపోతాయనే ఆలోచనలో కూరుకుపోకండి..

జీవితంలో ఆరోగ్యం కంటే పనికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం . విజయం సాధించడానికి, మనం నిరంతరం ఒత్తిడి సంకెళ్లలో కొట్టుమిట్టాడుతున్నాము. పని నుంచి ఒత్తిడి తగ్గించడం మీ శరీరానికి, మనస్సుకు మంచిది. పని చేసే వ్యక్తి తన వ్యక్తిగత జీవితంలోని డిమాండ్లకు సమాన ప్రాధాన్యత ఇస్తాడు. వర్క్ ప్లేస్ లో బాధ్యతలు పెరగడం, ఎక్కువ గంటలు పని చేయడం, ఇంట్లో బాధ్యతలను ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీరు ముఖ్యమైన పనులు, పనికి ప్రాధాన్యత ఇవ్వాలనేది నిజమే అయినప్పటికీ, మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం కూడా అంతే ముఖ్యం. సరైన షెడ్యూల్‌ను రూపొందించుకోవడం కూడా సాధ్యమవుతుంది. కానీ ఆచరణాత్మకంగా ఉండటం ముఖ్యం. మీరు



చాలా ముఖ్యమైనవిగా భావించే పనులకు రోజులో ఎక్కువ సమయం ఇవ్వండి. ఇంట్లో గడుపుతూ ఆఫీసు పనులు చెడిపోతాయనే ఆలోచనలో కూరుకుపోకండి.

మీరు ఎంచుకున్న కెరీర్‌లో ఎలాంటి అడ్డంకులు ఉండకూడదు. మీరు చేస్తున్న పనితో మీరు సంతృప్తి చెందకపోతే మీరు ఒత్తిడిలో ఉన్నారని అర్థం. మీరు మీ ఉద్యోగంలోని ప్రతి అంశాన్ని ప్రేమించాల్సిన అవసరం లేదు. అయితే పని పట్ల ఆసక్తి ఉండాలి. మీరు ప్రతిరోజూ ఉదయం మంచం మీద నుండి లేచినప్పుడు, మీ పని గురించి సానుకూలంగా ఆలోచించండి. మీరు అలసిపోయి, మీకు నచ్చిన పనులు చేయడం కష్టంగా అనిపిస్తే ఏదో తప్పు జరిగిందని అర్థం. నచ్చని వాతావరణంలో పనిచేయడం చాలా కష్టం. మీరు మీ ఉద్యోగానికి భయపడితే, ఇప్పుడు మీకు నచ్చిన ఉద్యోగం కోసం వెతకడం ప్రారంభించండి.

ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి. మానసిక ఆరోగ్యం, భావోద్వేగ ఆరోగ్యం, శారీరక దృఢత్వం అంటే మొత్తం ఆరోగ్యానికి శ్రద్ధ వహించండి. మీరు డిప్రెషన్‌లో ఉండి పనిని కొనసాగించడం మంచి పరిణామం కాదు. తీవ్రమైన వెన్నునొప్పి ఉన్నప్పటికీ మీరు పని చేస్తుంటే, త్వరలో మీరు ఆరోగ్య కారణాల వల్ల పనిని వదిలివేయవలసి ఉంటుంది. మీరు ఏదైనా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంటే బాగా చికిత్స పొందండి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

ఎప్పటికప్పుడు బయటి ప్రపంచం నుంచి డిస్‌కనెక్ట్ చేయడం వల్ల వారం ఒత్తిడి నుంచి కోలుకోవచ్చు. ఇది ఇతర ఆలోచనలతో ముందుకు రావడానికి మాకు అవకాశం ఇస్తుంది. పని ఇమెయిల్‌ను తనిఖీ చేయడానికి బదులుగా ధ్యానం చేయడానికి కొన్ని క్షణాలను అన్‌ప్లగ్ చేయడం ఉత్తమం. మీరు పని కోసం ప్రయాణాలు చేస్తుంటే కొన్ని మంచి పుస్తకాలు చదవండి. ఇది పని ఒత్తిడిని తగ్గిస్తుంది. విరామం తీసుకోండి. కొన్నిసార్లు అన్‌ప్లగ్ చేయడం అంటే సెలవు తీసుకోవడం. ఈ సమయంలో ఆఫీసు పనిని పూర్తిగా ఆపివేయండి. సెలవుల్లో ప్రయాణం మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా రిఫ్రెష్ చేస్తుంది. ఈ సమయంలో ఆఫీస్ మెయిల్, ఆఫీస్ వాట్సాప్ గ్రూపులను చెక్ చేయడం, రిప్లై ఇవ్వడం మానేయండి. దీంతో మళ్లీ పనిలోకి వచ్చాక రెట్టింపు ఉత్సాహంతో, శక్తితో పని చేయగలుగుతారు.

# స్త్రీలు ఎండుద్రాక్ష తింటే ఏమవుతుంది?



ఎండు ద్రాక్ష. ఇవి కొంతవరకు తీపి రుచి ఉన్నప్పటికీ తక్కువ కొవ్వు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. దాదాపు కొవ్వు రహితంగా ఉంటాయి. ఎండు ద్రాక్ష ఇతర ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాము. ఎండు ద్రాక్షలో ఒలెనిక్ అయాసిడ్ ఉన్నందున దంతాలలో ఉన్న బ్యాక్టీరియాను పెరగనివ్వకుండా పళ్ళను రక్షిస్తుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉన్నందున విరేచనం సాఫీగా జరుగుతుంది. స్త్రీలు ఎండుద్రాక్ష తీసుకోవడం వలన ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్ అందుతాయి. దీని వలన బ్లడ్ కౌంట్ త్వరగా పెరిగే అవకాశం ఉంది.

ఎండుద్రాక్షలో ఉండే పాలిఫినోలిక్ యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్ రాకుండా కాపాడుతాయి.

ఎండుద్రాక్షలోఎసిడిటిని తగ్గించే పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష తినడం వలన శరీరంలో రక్త కణాలు, హిమోగ్లోబిన్‌ల శాతం పెరగేలా చేస్తాయి. ఎండుద్రాక్షలో వుండే పోషకాలు మెదడు, గుండె, నరాలు, ఎముకలు, కాలేయం చక్కగా పనిచేసేలా చేస్తాయి.

# మీకు బ్లాక్ వాటర్ గురించి తెలుసా..




సినీ తారల సీక్రెట్ బ్లాక్ వాటర్..! ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు.. బ్లాక్ వాటర్.. ఈ పేరు వింటేనే చాలామందికి వికారం, వాంతులు వచ్చేలా ఉంది.. ఎందుకంటే.. తెల్లటి, స్వచ్ఛమైన నీటినే మనం ఎక్కువగా ఇష్టపడతాం. అలాంటి స్వచ్ఛమైన నీటికోసం డబ్బు ఖర్చుపెట్టి మరీ మార్కెట్‌లో కొనుగోలు చేస్తుంటారు. కానీ, ఇక్కడ మాత్రం నల్లగా, కషాయం కంటే దారుణంగా కనిపిస్తున్న ఈ బ్లాక్ వాటర్‌ని సినీ, క్రీడా ప్రముఖులు కొందరు ఎగబడి తాగుతున్నారట. అవును, ఈ మాట నిజమే.. ఎందుకంటే ఇలాంటి బ్లాక్ వాటర్‌లో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

బ్లాక్ వాటర్ ప్రయోజనాలు సాధారణ మనం తాగే మంచినీళ్లలో స్థాయి 7 ఉంటే.. ఈ బ్లాక్ వాటర్‌లో అంతకుమించి ఉంటుందట. అలానే బాడీని హైడ్రేటెడ్, ఫిట్‌గా ఉంచటంలో ఈ బ్లాక్ వాటర్ మెరుగ్గా పనిచేస్తుంది. ఇందులో ఉండే 70% ఖనిజాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు జీర్ణప్రక్రియని మెరుగుపరుస్తుంది.శరీరానికి సరిపడా ఈ నీరు తీసుకోవడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, జీర్ణశయాంతర ప్రేగు సమస్యలను నివారిస్తుంది.

బ్లాక్ వాటర్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పొడిబారకుండా చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఈ బ్లాక్ వాటర్ సహాయపడుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నీరు ఏకాగ్రతను పెంచుతుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

వేసవిలో ఈ నీటిని ఎక్కువగా తీసుకుంటే.. సన్‌స్ట్రోక్ నుంచి బయటపడవచ్చు. బ్లాక్ వాటర్ శరీర వేడిని తగ్గిస్తుంది. బ్లాక్ వాటర్ రక్తపోటును అదుపులో ఉంచడం, కీళ్లలో జిగురు పెంచడంలోనూ శరీర కీలకమైన విధుల్లో పాల్గొంటుంది. జీవక్రియ, నాడీ సంబంధిత విధులను మారుస్తుంది.

మనం రోజూ తీసుకునే నీటిలో సాధారణంగా అకర్బన లవణాలు ఉంటాయి. అయితే బ్లాక్ వాటర్ లో నీరు ఎక్కువ ఆల్కలీన్‌గా ఉంటుంది. అందువల్ల బ్లాక్ వాటర్‌ని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు.

అందుకే, పలువురు హీరోయిన్లు మలైకా అరోరా, ఊర్వశి రౌతేలా, శ్రుతి హాసన్ తదితరులు కూడా ఈ బ్లాక్ వాటర్‌ని తాగుతున్నారట. భారత్‌లో విరాట్ కోహ్లితో పాటు ప్రస్తుతం బ్లాక్ వాటర్ తాగుతున్న జాబితా కూడా గత కొన్ని నెలల నుంచి క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

# మగవారి కంటే ఆడవారికే ఎందుకు మైగ్రేన్ ఎక్కువ వస్తుంది?

మైగ్రేన్ అంటే కుడి లేదా ఎడమవైపు తలనొప్పి రావడం. ఒక్కోసారి దీని కారణంగా.. తలలో నరాలు బలహీనపడి ఆలోచనాశక్తి తగ్గిపోతుంటుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ.. మైగ్రేన్ బాధితులున్నారు. కానీ పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే మైగ్రేన్ తో బాధపడుతున్నవారు అధికంగా ఉంటున్నారు. అందుకు కారణం.. ఇంటి పని, ఆఫీస్ పని ఒత్తిడి, సమయానికి ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, తీసుకునే ఆహారంలో సరైన పోషకాలు లేకపోవడమేనని వైద్యులు చెబుతున్నారు. వాటికి తోడు ఎన్నో రకాల ఆలోచనలు, చిన్నచిన్న విషయాలకే ఆందోళన చెందడం..

సాధారణంగా తలనొప్పి వస్తేనే తట్టుకోలేం. వెంటనే దానికి సంబంధించిన ట్యాబ్లెట్ వేసుకుని రెస్ట్ తీసుకుంటాం. లేదంటే.. ఒక టీ లేదా కాఫీ తాగుతాం. నిజానికి టీ, కాఫీ ల వల్ల తలనొప్పి తగ్గదు. వాటిలో ఉండే కెఫీన్ కారణంగా మనం కొంత ప్రశాంతంగా ఉండగలుగుతాం. తలనొప్పినే భరించలేం కదాం. మరి మైగ్రేన్ పెయిన్ వస్తే? అది ఇంకా తీవ్రంగా ఉంటుంది. కనీసం రోజువారి పనులు కూడా చేసుకోలేనంత అవస్థ పెడుతుంది మైగ్రేన్. శరీరంలో విటమిన్ బి లోపం కారణంగా మైగ్రేన్ వస్తుంది.

మైగ్రేన్ అంటే కుడి లేదా ఎడమవైపు తలనొప్పి రావడం. ఒక్కోసారి దీని కారణంగా.. తలలో నరాలు బలహీన పడి ఆలోచనాశక్తి తగ్గిపోతుంటుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ.. మైగ్రేన్ బాధితులున్నారు. కానీ పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే మైగ్రేన్ తో బాధపడుతున్నవారు అధికంగా ఉంటున్నారు. అందుకు కారణం.. ఇంటి పని, ఆఫీస్ పని ఒత్తిడి, సమయానికి ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, తీసుకునే ఆహారంలో సరైన పోషకాలు లేకపోవడమేనని వైద్యులు చెబుతున్నారు. వాటికి తోడు ఎన్నో రకాల ఆలోచనలు, చిన్నచిన్న విషయాలకే ఆందోళన చెందడం కూడా మైగ్రేన్ కు కారణాలు. వీలైనంత వరకూ ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలి. అప్పుడే మెదడుపై ఒత్తిడి పడకుండా.. మైగ్రేన్ కు గురికాకుండా ఉంటారు.

మన శరీరంలో మెటబాలిజం ప్రక్రియలో విటమిన్ బి ముఖ్యపాత్ర పోషిస్తుంది. కార్బోహైడ్రేట్లు, కొవ్వుల నుంచి శక్తిని ఉత్పత్తి చేయడం, ఆ శక్తిని శరీర అవయవాలు వినియోగించుకోవడానికి విటమిన్ బి పనిచేస్తుంది. నిద్రలేమి, ఒత్తిడి, సరైన ఆహారం తీసుకోకపోవడం, అలసట కారణంగా.. నరాల వ్యవస్థపై వాటి ప్రభావం పడి తరచూ తలనొప్పి వస్తుంది. క్రమంగా అది మైగ్రేన్ కు దారితీస్తుంది.



ఒక్కోసారి ఇది పక్ష వాతానికి కూడా దారి తీయచ్చు. దీనిన స్పైనల్ కార్డ్ సబ్ అక్యూట్ కంబైన్డ్ డిజనరేషన్ అంటారు.

విటమిన్ బి లోపాన్ని నివారించగలిగితే.. మైగ్రేన్ నుండి విముక్తి పొందవచ్చు. థయామిన్ (విటమిన్ బి1), రైబోఫ్లావిన్ (విటమిన్ బి2) సరైన మోతాదులో శరీరానికి అందని పక్షంలో మైగ్రేన్ వస్తుంది. శరీరానికి విటమిన్ బి1 అందాలంటే బఠానీ, హెూల్ వీట్ బ్రెడ్, నట్స్ వంటివి ఆహారంగా తీసుకోవాలి. అలాగే విటమిన్ బి కోసం పాలు, గుడ్లు, పెరుగు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. అలాగే లివర్, మష్రూమ్స్, మాంసం, చేపలు, తాజా అరటి పండ్లు, కమలా పండ్లలో థయామిన్ (విటమిన్ బి1) ఎక్కువగా లభిస్తుంది. రైబోఫ్లావిన్ (విటమిన్ బి2) పాలు, గుడ్లుతో పాటు.. పుట్టగొడుగుల్లో ఎక్కువగా లభిస్తుంది.

# సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అర్హులకు సంక్షేమపథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని పార్లమెంట్ సభ్యులు, వైసీపీ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ మేరకు 61వరోజు శుక్రవారం లాసన్స్ బే కాలనీలో వార్డ్ వైసీపీ ఇంచార్జి సూరాడ లక్ష్మి దాస్ గారితో పాదయాత్ర నిర్వహించారు.

ఎం.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజక వర్గంలో 61 రోజుల నుండి నియోజక వర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగితెలుసు కుంటున్నామని, విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గములో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు. అదేవిధంగా విశాఖ పార్లమెంటరీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీ అభ్యర్థినిగా గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు.

కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరాడ వెంకటలక్ష్మి దాస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# జన సైనికుడి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గంగవరం, 88 వ వార్డు , పెందుర్తి నియోజకవర్గం లో కొద్ది నెలల క్రితం మరణించిన జన సైనికుడు మోటూరు అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన వార్డ్ ఇంచార్జ్ వబ్బిన జనార్దన్ శ్రీకాంత్. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దూరదృష్టితో జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు ఆపద వస్తే కొంత ఆర్థిక భరోసా ఉండాలని ఉద్దేశంతో జనసేన పార్టీ సభ్యులందరికీ క్రియాశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ చేయించి, అది ఈనాడు మా యొక్క వార్డులో జనసేన సభ్యుని కోల్పోగానే మా జాతీయ ప్రధాన కార్యదర్శి నాగబాబు గారి చేతుల మీదుగా మంగళగిరి పార్టీ కార్యాలయంలో 5 లక్షలు రూపాయలు వారి అమ్మగారు కొండమ్మ గారి ఇవ్వడం జరిగిందని, జనసేన పార్టీ సభ్యులను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చక్కగా చూసుకుంటారో ఇదొక ఉదాహరణ అని, ప్రజలందరూ కూడా ఇది గమనించి పవన్ కళ్యాణ్ గారికి మనమందరం సపోర్ట్ చేసినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి బాగోగులు చూసుకుంటారు కావున మనందరం పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరిచే విధంగా పనిచేయాలని, మేమందరం కూడా ఈ ఒక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఉద్దేశంతో స్థానిక నాయకులతో కలసి పరామర్శించడం జరిగిందని వివరించారు, ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు మోటూరు కనకరాజు, గంగు నాయుడు, శ్రీను ,నరేష్ ,గోపి, ప్రసాద్, వినోద్, ప్రవీణ్, రాజు, రూపేష్ మరియు జనసైనికులు.

# ఆక్రమణలో ప్రభుత్వ స్థలం



**రోలుగుంట/రావికమతం, (విశాఖ సమాచారమ్):** రోలుగుంట మండలంలోని దిబ్బల పాలెం సర్వే నెంబర్ 1 లో సుమారు 5 సెంట్ల ప్రభుత్వం స్థలాన్ని అదే గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తి ప్రభుత్వ భూమి ని 9నెలల కాలం గా కబ్జా చేసి పాక వేసి దర్జాగా అనుభవిస్తున్నారు. ఈ సంఘటనపై సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు. ప్రభుత్వ స్థలాన్ని కాజేసినప్పటికీ అధికారుల స్పందించకపోవడంలో సర్వత్రా విమర్శలు వెలివెత్తుతున్నాయి. అయితే ఈ విషయమై సంబంధిత విఆర్ఓ లక్ష్మణ్ ను ఫోనులో సంప్రదించగా తమకు అందిన ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగిందని సర్వే నెంబర్ 1 లో సుమారు ఐదు సెంట్లు స్థలాన్ని శ్రీను అనే వ్యక్తి కబ్జా చేశారని దీనిపై నోటీసులు ఇవ్వడం జరిగిందని అధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అనకాపల్లిలో మల్టీ మోడల్ ప్రాజెక్టుగా కామన్ ఇంక్యుబేషన్ సెంటర్

## ప్రతి రైతు వ్యాపార వేత్తగా ఎదగాలి






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలోని ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రతి రైతు వ్యాపార వేత్తగా ఎదిగేందుకు, కేంద్ర నిధులతో అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ లో మల్టీ మోడల్ ప్రాజెక్ట్ గా కామన్ ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభించడం జరుగుతుందని అనకాపల్లి ఎంపి బీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. అనకాపల్లి పట్టణంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం(అర్ఏఆర్ఎస్)లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఇంక్యూబెసిన్ సెంటర్ భవనాన్ని ఎంపీ సత్యవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనకాపల్లి రైతాంగానికి కల సాకారం అయ్యే రోజు చేరువలోనే ఉందని అన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేందుకు అవసరమైన సలహాలు, సూచనలను ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించారని అన్నారు. వాటి సహాయంతో ఉత్పత్తి చేసిన పంటలు, వాటి ఉప ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయడం కోసం మోడల్ ఇంక్యూబేషన్ సెంటర్ అవసరమైందని అన్నారు. ఇక్కడే ఉత్పత్తి చేసిన పంటలకు ఉప ఉత్పత్తులను తయారు చేసుకొని ఇక్కడే వాటి మార్కెటింగ్ కోసం మనమే వ్యాపారస్తులమయ్యే వెసులుబాటు కలుగుతుందని, వ్యవసాయ విద్యని అభ్యసించిన యువతకు ఉపాధి అవకాశాలు కూడా ఉంటాయని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ అవసరాలను గుర్తించి రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక్కొక్క ప్రాజెక్ట్ మంజూరు చేయగా విశాఖ జిల్లాకు మంజూరు అయిన ప్రాజెక్ట్ ను అనకాపల్లి ఎంపి గా నేను మన జిల్లాకు తీసుకువచ్చాను అని అన్నారు. చెరకు, మిలెట్స్, పనస ఉత్పత్తులు నుంచి ఉప ఉత్పత్తులు తయారు చేయు విధానాలు నేర్పించుట, వాటిని మార్కెటింగ్ చేయడం పై శిక్షణ ఇవ్వడం ప్రాజెక్ట్ లక్ష్యం అన్నారు. దీనికి తోడు మరొక 30 లక్షలు ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం నిధులతో చెరుకు నుంచి బెల్లం పొడిని తయారీ చేసే విధానాన్ని కూడా కలిపి ఇక్కడ శాస్త్రవేత్తల మధ్య నేర్పిస్తారు అని, రైతులు, యువకులకు శిక్షణ ఇచ్చి బ్యాంకర్లచే 70 శాతం సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేస్తారని అన్నారు. రాష్ట్రంలోనే మోడల్ గా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ఏడాది మే 20 న శంఖుస్థాపన చేసి నిధులు మంజూరు చేయగా కేవలం ఐదారు నెలల్లోనే భవనం పూర్తి అయ్యిందని, టెండర్ ఆలస్యం కారణంగా పరికరాలు లేట్ అయ్యాయని వారం రోజుల్లో అన్ని పరికరాలతో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ రిసర్చేస్ ప్రశాంతి, బోర్డ్ సభ్యురాలు సాయి లక్ష్మీ, జిల్లా హార్టికల్చర్ అధికారి ప్రభాకర్, రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి బొడ్డేడ లక్ష్మి నరసింహారావు, డాక్టర్ విష్ణు మూర్తి, పరిశోధనా కేంద్రం సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు డిక్లరేషన్ సభకు రండి... తరలి రండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిళమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ నెల 16వ తారీఖున విశాఖ స్టీల్ ప్లాంట్ లో తృష్ణ గ్రౌండ్స్ లో 'విశాఖ ఉక్కు డిక్లరేషన్' భారీ బహిరంగ సభ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసింది.

తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై విశాఖ ఉక్కు పై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించనున్నారు.

ఎన్నో పోరాటాలు చేసి, ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న తెలుగు ప్రజల ఆస్తి, భావోద్వేగాలకు ప్రతీక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కాంగ్రెస్ పార్టీ అడ్డుకొని తీరుతుందని ఏపిసీసీ పరిశోధనా విభాగం కార్యదర్శి డా విజయ్ చంద్ర అన్నారు.

32 మంది ఆత్మ బలిదానాల త్యాగాల ఫలితం. 17000 మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న కల్పవల్లి. కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక విశాఖ ఉక్కు పరిరక్షణ ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు.

వైఎస్ షర్మిళమ్మ అధ్యక్షతన ఏపీ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈ నెల 16వ తేదీన విశాఖపట్టణంలో నిర్వహించనున్న బహిరంగ సభకు తరలి రావలసిందిగా రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సొంత గనులు లేకున్నా...లాభాల్లో నడుస్తున్న కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తామన్న మోడీ నిర్ణయం దోపిడీకి పరాకాష్ట అని ఆయన వ్యాఖ్యానించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రవేటుపరం కానివ్వబోమని ప్లాంట్ కార్మిక సంఘాలకు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారుబీ ప్రజాస్వామ్య లక్ష్యాలను నెరవేరుస్తున్నందున ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ కాపాడుతుందని శ్రీ రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో స్పష్టం చేశారనీ ఆయన గుర్తుచేశారు.

విశాఖ ఉక్కు వ్యవహారంలో వైకాపా తేలు కుట్టిన దొంగలా వ్యవహరిస్తుంది. ఇప్పటికే గంగవరం పోర్టు అదాని పరం చేసిన జగన్ కుదిరితే విశాఖ స్టీల్ ప్లాంట్ కూడా మోదీ మిత్రులకు అప్పగించడానికి చూస్తున్నారు. కేసుల భయంతో నోరెత్తకుండా బీజేపి ఆదేశించినట్టు చేస్తున్నారు. బీజేపీ, వైకాపాల తీరు దొంగలు కలసి ఊర్లు పంచుకున్నట్టు ఉంది. మోదీ తన మిత్రుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో ముడుపులు తీసుకొని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని100% వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ఆ మిత్రులకే అప్పగించాలని కుట్ర చేశారని ఆయన అన్నారు.

జగన్ కేసుల భయంతో బీజేపి మడుగులు వత్తుతున్నాడు, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా బీజేపి తీసుకొన్న ఏ నిర్ణయాన్ని జగన్ వ్యతిరేకించిన దాఖలాలు లేవు. కాబట్టి జగన్ కు ఓట్లడిగే హక్కు లేదు అని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లుగా తమ మేనిఫెస్టోలో పెట్టిన తర్వాతే ఓట్లు అడగాలని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయనీ, లేదంటే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఉక్కు డిక్లరేషన్ తో ముందుకు రాబోతుందని, ఈ సభలో విశాఖ ఉక్కు పోరాట కమిటీ సభ్యులు, ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, నిర్వాసితులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు, ప్రవేటీకరణ వద్దు- ప్రభుత్వ రంగమే ముద్దు అనే నినాదాలు ఢిల్లీ వినిపించేలా ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులు, పాఠశాలలు "ఐరాడ్" యాప్ ను తప్పని సరిగా డౌన్లోడ్ చేసుకోవాన్నారు. బి.ఐ.ఎస్. స్టాండర్డ్ లేని హెల్మెట్స్ అమ్మకుండా చూడాలని, వాటిని అమ్మే షాపులపై కేసులు నమోదు చేయాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే అవకాశాలున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద వేగనిరోధకాలు (స్పీడ్ బ్రేకర్స్) ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. హెల్మెట్ ధరించని వారిని సి.సి.కెమేరాల ద్వారా గుర్తించి వారికి జరిమానా విధించేలా తగిన సాంకేతికతను ముందుగా లంకలపాలెం కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీ కృష్ణ మాట్లాడుతూ పోలీసు, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. రహదారి భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, అడిషనల్ ఎస్.పి. బి.విజయభాస్కర్, జిల్లా రవాణా అధికారి కె.వి.ప్రకాశరావు, డియంఅండ్ హెచ్ వో డాక్టర్ ఎ.హేమంత్, డిసిహెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పోలీసు, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ యూనిట్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫింగర్ ప్రింట్ యూనిట్ ఇన్స్పెక్టర్ గా శ్రీమతి టి.విజయ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. విశాఖపట్నం సిటీ పోలీస్ ఫింగర్ ప్రింట్ యూనిట్ ఎస్సైగా పనిచేస్తూ పదోన్నతి పై అనకాపల్లి జిల్లా ఫింగర్ ప్రింట్ యూనిట్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారుఫింగర్ ప్రింట్ యూనిట్ వారు జిల్లాలో జరిగే వివిధ రకాల నేరాలకు సంబంధించి నేరస్థలం లో లభించే వేలిముద్రలను సేకరించి, విశ్లేషణ చేసి కేసుల దర్యాప్తులో పోలీసులకు సహకరించి నిందితులను పట్టుకునేందుకు మరియు గుర్తించేందుకు ఈ విభాగం పని చేస్తుంది.

# మళ్లీ వచ్చేది మన వైసీపీ ప్రభుత్వమే : అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్ సారథ్యంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అని అయితే అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కూడా కీలక భూమిక పోషించి మన పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు ప్రతీ ఒక్క పార్టీ శ్రేణులు కూడా కష్టపడి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పురపాలక సంఘం, 27,28వ పోలింగ్ బూత్ పరిధిలో గల 15 వార్డుల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి బెలగాంలో గల సచివాలయం కన్వీనర్ కౌన్సిలర్ చీకటి అనురాధ నివాసం వద్ద నేడు సమీక్షా సమావేశం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి, వైసీపీ కి అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలి అన్న అంశంలపై అందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది. బూత్ పరిధిలో గల ప్రతీ ఒక్క ఓటర్ నీ కూడా మనం నేరుగా కలుసుకుని మన జగనన్న ప్రభుత్వం వారికి చేసిన మేలును తెలియచేయడం పాటుగా మన భవిష్యత్ మరింత బాగుండాలి అన్నా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు మును ముందు కొనసాగాలన్నా అందరూ కూడా తప్పక వైయస్ జగన్ కి మద్దతుగా నిలిచి మన ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం అందరికీ తెలియచేసి మన 27 ,28వ పోలింగ్ బూత్ లో పూర్తి స్థాయిలో మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అందరికీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్ల చీకటి అనురాధ, సువ్వాడ లావణ్య, బొత్స ఆనంద్, సచివాలయం కన్వీనర్లు ఎగి రెడ్డి భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లను పంపిణి చేసిన బిజెపి కన్వీనర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గంగాడలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లను భారతీయ జనతా పార్టీ కన్వీనర్ సొండి సంజీవ్ మాస్టర్ శుక్రవారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి దేశ ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒకటైన ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ సబ్సిడీ పై ప్రజలు కు అవగాహన సమావేశంను నిర్వహించడం జరిగిందన్నారు పార్వతిపురం నియోజకవర్గ బలిసిపేట మండలం గంగాడ గ్రామంలో ఈశ్వర్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో బిజెపి స్థానిక నాయకులు మండల కో- కన్వీనర్ గంటా హరిబాబు నాయకత్వంలో ఎల్. పి. జి గ్యాస్ పంచాయతీ నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఉచితముగా ఇస్తున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్ యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ పంచాయతీలో మండల అధ్యక్షులు ఎస్ కే శివ నాయుడు ,మండల కన్వీనర్ బెవ ర సత్యనారాయణ మాస్టారు, గంగాడ మాజీ సర్పంచ్ శ్రీ జి శంకర్రావు , పార్వతిపురం మండలం బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు మువ్వల శంకర్రావు , శ్రీ బేత నాగభూషణం , విస్తారక్ శ్రీ భూపతి రావు,సీతానగరం మండల బిజెపి నాయకులు సిహెచ్. సురేష్ , నరసింహులు , మాజీ సర్పంచ్ చిన్నోడు,మండల మహిళా అధ్యక్షులు మతి లక్ష్మీ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసరావు సూచనలతో పాల్గొన్న సంజీవ్ మాస్టారు ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు రైల్వేటేషన్ల ఆధునీకరణ, విమా నాశ్రయం నిర్మాణాలు, మొదలగు నవి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఎస్.సంజీవి మాస్టర్ ఉద్ఘాటించారు.

## సమత కళాశాలలో ఎస్.గణేష్‌కు అభినందనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాలలో చదువుతున్న ఎస్.గణేష్ ఎంబీఏ మొదటి సంవత్సరం ఈనెలలో జరిగిన ఆలిండియా కిక్ బాక్సింగ్ 51 కేజీలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. దీనికి కళాశాల డీన్ విజయ్‌రవీంద్ర, సెక్రటరీ రవీంద్ర, ఇన్‌ఛార్జ్ డా. జి.శ్రీనివాసరావు, వ్యాయామ విభాగ అధిపతి జి.రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది ఎస్.గణేష్‌కు అభినందనలు తెలిపారు.

## భారీగా బెల్లం పులుపు ధ్వంసం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు గుమ్మలా పాడు గ్రామ సరిహద్దు ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నారని అందిన కచ్చితమైన సమాచారం తో రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ నాయుడు తమ సిబ్బంది తో దాడులు నిర్వహించగా నాటు సారా కి అత్యంత అవసరం అయ్యే సుమారు 3400 లీటర్ల బెల్లం పులుపు కనిపించడం తో బెల్లం పులుపు ను వంట సామాగ్రి ధ్వంసం చేసినట్టి స్థానిక ఎస్ ఐ తెలిపారు. నాటు తయారు చేసిన అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకువేలి మండలం సుంకర మెట్ట పంచాయతీ జడ్డి పనస గ్రామంలో ఎంపీ గ్రాంట్ నిధులు సుమారు 10 లక్షలతో మంజూరు చేసిన సామాజిక భవనాన్ని రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభం చేసారు. సర్పంచ్ చిన్న బాబు మాట్లాడుతు ఈ సామజిక భవనం సుంకర మెట్ట పంచాయతీ హెడ్ క్వార్టర్ లో నిర్మించడం చాల ఉపయోగ కరంగా ఉంటుంది. ఈ భవనం లో అసాంఘీక కార్యక్రమలు జరగ కుండా చూసుకోవాల్సిన బాధ్యత ఈ గ్రామస్తులు పైన అలాగే మన అందరి పైన ఉంది. గ్రామంలో మంచి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఉపయోగించాలి. ప్రభుత్వం ఇంత వ్యయం చేసి మనకు సామాజిక భవనం నిర్మాణం చేసి ఇస్తే దానిని మనం ఏ విధంగా ఉపయోగించు కొవాలో అది మన మీద అధార పడి ఉంటుంది. అలాగే పంచాయతీ లో చాల గ్రామాల కు సామజిక భవనాలు లేవు వాటిని కూడ ప్రభుత్వం గుర్తించి సామజిక భవనాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఆశ కార్య కర్త పాంగి రమ్య వార్డు మెంబెర్ గెమ్మెల రాంచందర్ బురిడీ గణేష్ వైసీపీ నాయకులు గాసి,ప్రసాద్ గ్రామస్తులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది భారత జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక

**కొలంబో:** తమ దేశ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపిస్తూ భారత్‌కు చెందిన 15 మంది జాలర్లను శ్రీలంక నౌకాదళం శుక్రవారం అరెస్టు చేసింది. ఉత్తర జాఫ్నా ద్వీప సమీపంలోని కరైనగర్ తీరంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. తదుపరి విచారణ కోసం వారిని ఫిషింగ్ డైరెక్టరేట్‌కు అప్పగించినట్లు తెలిపింది. కొద్దిరోజుల క్రితం భారత జాలర్లు తమ పరిధిని దాటి శ్రీలంక జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగిస్తున్నారని ఆ దేశ జాలర్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. తమ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు శ్రీలంక నౌకాదళం 16 బోట్లను జప్తు చేయడంతోపాటు 225 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాదిలో ఇది ఆరో ఘటన. జనవరిలో రెండు సార్లు, ఫిబ్రవరిలో మూడుసార్లు భారత జాలర్ల అరెస్టులు చోటుచేసుకున్నాయి. భారత్ - శ్రీలంకల మధ్య చేపలవేట వివాదం ఎంతోకాలంగా నెలకొంది. తమిళనాడు, శ్రీలంకను వేరు చేసే పాక్ జలసంధిలో మత్స్యసంపద సమృద్ధిగా ఉంది. ఇక్కడ చేపల వేటకు వెళ్లిన భారత జాలర్లను గతంలో పలుమార్లు శ్రీలంక అధికారులు అరెస్టు చేయ డమేగాక, వారిపై కాల్పులు జరిపిన సందర్భాలున్నాయి. 2023లో శ్రీలంక నేవీ సిబ్బంది 240 మంది భారతీయ మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది.

# అనకాపల్లిలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని రింగ్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది పార్టీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల భాగంగా ముందుగా ఆ పార్టీ జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను అభిమానులను ఉద్దేశించి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ దుర్మార్గపు ప్రభుత్వం పోవాలంటే తమ అమూల్యమైన ఓటుతో వైసిపికి బుద్ధి చెప్పాలని అన్నారు. బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు కలిసినట్టుగా ఈ మూడు పార్టీలు నాయకులు కలవడం ఒక శుభ పరిణామాలు అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వం లో జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వేధింపబడ్డారని, ఈ రాష్ట్ర ప్రజలను నానా అవస్థలకు గురి చేశారని అన్నారు. మూడు పార్టీలు కలయిక ఒక సంచలన మని ఒక ఒకరు దేశ నాయకుడు నరేంద్ర మోడీ అయితే మరొకరు తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు అని మరొకరు ప్రజల్లో క్రేజీ సంపాదించిన సినీ యాక్టర్ జనసేన అది నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు. ముగ్గురి కలయికతో ఈ రాష్ట్రం లో ఇప్పుడన్నా ప్రభుత్వానికి చమర గీతం పాడి ఇంటికి పంపించే సమయం దగ్గరలోనే ఉంది అన్నారు. ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్ర సైకో ముఖ్యమంత్రి పోవాలని ప్రజలందరూ తెలుగుదేశం ఉమ్మడి పార్టీకి మద్దతు ఇచ్చే ఆ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ జన సందోహం చూస్తుంటే మన పార్టీ తప్పక విజయం ఎంతో దూరం లేదని అనిపిస్తుందని ఆయన అన్నారు ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ కనుమరుగయ్యే సమయం ఆసన్నమైనదని ఈ సైకో ముఖ్యమంత్రి ని ప్రజలు తరిమికొట్టే సమయం దగ్గరలోనే ఉందని వారి పరిపాలన ప్రజలకు నరకయాతనగా తయారైందని ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అనేది మచ్చుకు కూడా ఎక్కడా లేదని ఇలాంటి ప్రభుత్వాన్ని ఎందుకు తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు మాట్లాడుతూ త్వరలో త్వరలో రాష్ట్రానికి మంచి రోజులు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశ%శీ% అనంతరం పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి జనసేన పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బిజెపి పార్టీ కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పట్టణ మెయిన్ రోడ్డు గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఊరేగింపులో జనసేన అభ్యర్థి రామకృష్ణ తెలుగుదేశం, బిజెపి నాయకులు గ్లాసులను పట్టుకొని ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు ఓటు వేయమని ప్రజలను కోరారు.

## వికలాంగులకు 3వేల నుండి 10వేలవరకుపెంచాలని రిజర్వేషన్లు కల్పించాలని సుబ్బారెడ్డికి వినతిపత్రం అందచేసిన సురేష్ మీనన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గారిని ఈరోజు తన గెస్ట్ హౌస్ లోని దివ్యాంగుల హక్కుల సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది . వికలాంగుల పెంచను 3000 నుండి 10000 వరకు పెంచాలని కోరడం జరిగింది. వైయస్సార్సీపి పార్టీ దివ్యాంగులకు చేయు పథకాలను మ్యానిఫెస్టోలో పొందుపరచాలని కోరడం జరిగింది కేజీ టు పీజీ విద్యని దివ్యాంగులకు ఉచితంగా అందించాలని కోరడం జరిగింది అన్ని రకాల బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది బడ్జెట్లో 5% నిధులను దివ్యాంగులకు కేటాయించాలని కోరారు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరడం జరిగింది అంత్యోదయ కార్డును దివ్యాంగులకు అందజేయాలని తద్ అనుగుణంగా 35 కేజీల బియ్యం అందించాలని కోరడం జరిగింది దివ్యాంగులకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్లు వరకు ఇవ్వాలని కోరడం జరిగింది షాప్ మున్సిపాలిటీ కార్పొరేషన్లలో 5/ షాపులు కేటాయించాలని కోరడం జరిగింది.

అదేవిధంగా ఆంధ్ర విశ్వ కళా పరిషత్ లో 250 మంది గెస్ట్ ఫ్యాకల్టీలు రోడ్డున ఉన్నారని వారికి తిరిగి పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది పై విషయమై సానుకూలంగా స్పందిస్తూ విసికి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల తనిఖీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికలకు ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మౌళిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌళిక సదూపాయాలు, తీసుకోవలసిన భద్రతా ఏర్పాట్లను గురించి సిబ్బందికి ఆదేశాలు జారీచేసారు. నిరంతరం సి.సి. కెమెరాలు పర్యవేక్షణ, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టం చేశారు. బారికేడ్లు ఏర్పాటు, రాత్రి వేళలలో వెలుగు ఉండేలా విద్యుత్ సదుపాయం, రక్షిత విద్యుత్ వైరింగు చేయాలని సూచనలు చేసారు. వాహనాలు పార్కింగు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గాలవారీగా రిసెప్షను సెంటరు ఏర్పాటు, మీడియా సెంటరు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవనాయుడు, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, ఎ.వి.రమణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎం వి ఆర్ కృష్ణా జి, డుమా పి.డి. కె రామచంద్రరావు, రోడ్లు భవనాలశాఖ ఇంజినీరింగ్ అధికారి ఎస్ వేణుగోపాల రావు, డీఇ అప్పాజీ, ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్. రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లంకెలపాలెం కూడలిలో రోడ్లు క్లీన్ చేయించిన కార్పొరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం జంక్షన్ ఫ్రీ లెఫ్ట్ లో అస్తవ్యస్తంగా పాడైపోయిన రోడ్డును స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ శు క్రవారం జీవీఎంసీ వాహనాలతో క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీలకు సంబంధించి ఎవరికి వారు నాణ్యతలేని రోడ్లు కనీసం మా నోటీస్ కూడా లేకుండా వేయడం వలన అవి పాడైపోయి ప్రమాదాలు ఎక్కువగా జరుగుచున్నవి. ఇప్పటికైనా ఫార్మా యజమానులకు తెలియజేయునది ఏమనగా మీ సి.ఎస్.ఆర్ .నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రజా ప్రతినిధులతో సంప్రదిస్తే ఇటువంటివి జరగవు,అని హెచ్చరించారు. ఈ రోడ్డు వేసి నెలరోజులు పూర్తికాకముందే మొత్తం పాడైపోయి చాలా ప్రమాదాలు జరిగి సామాన్య మానవులు ఇబ్బంది పడ్డారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్ర కోటేశ్వరావు , దాసరి రామారావు, చలపరెడ్డి రామారావు , వెల్డింగ్ శ్రీను , గురుపుటి దేవుడు, రౌతు రామచంద్రరావు, శంకర్రావుగారు, మడక రమేష్ నాయుడు , తణుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కీ పైప్ లైన్ పనులు నిలుపుదల చేయాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామంలో సర్వేనెంబర్ 116 లో అక్రమంగా రాంకీ యాజమాన్యం ప్రభుత్వ కొండ బంజర్ లో పైప్ లైన్ పనులు నిర్మించడం మరోవైపు గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో అక్రమంగా చెట్లు తొలగించి గ్రామానికి మరింత కాలుష్యం వెదజల్లేలా పైప్ లైన్ నిర్మాణ పనులు చేస్తున్నారని ఈ పనులను వెంటనే నిలుపుదల చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్, తాసిల్దార్, పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తాడి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు తెలిపారు. గ్రామానికి సమీపంలో ఉన్న గ్రీన్ బెల్ట్ ని తొలగించి అక్రమంగా నిర్మిస్తున్న పైప్ లైన్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని గ్రామ అఖిలపక్ష కమిటీ అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు . గ్రామస్తులు పైప్ లైన్ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లేసరికి పనులు నిలుపుదల చేసి యంత్రాలను తీసుకెళు న్నారని తర్వాత ప్రజలు లేని సమయములో దొంగచాటున ఈ పైప్ లైన్ పనులు చేస్తున్నారని ఈ రకంగా పనులు చేస్తే ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని దానికి రాంకీ యాజమాన్య బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## శ్రీ క్షేత్రం లో ధాన్య లక్ష్మికి పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధాన్య లక్ష్మి కి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు ,చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ధాన్య లక్ష్మీదేవికి అర్చన, పంచామృత అభిషేకాలు గావించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కాసనపు పోతురాజు కుటుంబానికి 10వేల రూల ఆర్థిక సహాయం అందజేసిన ఎం.వి.వి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వవార్డ్ శివగణేశనగర్ ప్రాంతానికి చెందిన కొసనపు పోతురాజు (60) అనారోగ్య కారణంగా మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం కుటుంబ సభ్యులను పార్లమెంట్ సభ్యులు ,తూర్పు వైసిపి సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి ధైర్యం చెప్పివారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సూరాడ వెంకటలక్ష్మి దాస్ వార్డ్ వైసీపీ అధ్యక్షుడు వాడ మోదుల గణేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు బెహ్రా వసంత గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తారురోడ్డు నిర్మాణానికీ డిప్యూటీ సీఎం శంఖుస్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి చేయాలంటే నాడు రాజశేఖరరెడ్డికి నేడు జగన్ మోహన్ రెడ్డి మాత్రమే సాధ్యమైందని మంత్రి అన్నారు. మండలంలోని వరాహపురం వి.ఆర్.ఆర్ పేట ఆర్ & బి రోడ్డు నుండి దిబ్బపాలెం వరకు తారురోడ్డును 78 లక్షల రూపాయల నిధులతో 1.70 కి.మీటర్ల పొడవుగల రోడ్ నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేసి శిలాఫలకాన్ని అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ 2007లో దివంగత నేత రాజశేఖరరెడ్డి హయాంలో ఈ రోడ్డు మంజూరు కాగా నాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రారంభించారని, మరలా ప్రస్తుతం సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మరోసారి ఇదే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభం కావటం పట్ల హర్షం వెలిబుచ్చారు. చేసిన అభివృద్ధిని కొనసాగించాలేని పాలకులు ఆ మధ్య కాలంలో ఎన్నడూ రోడ్డు బాగోగులు చూసిన వారే లేరని, వారు అలా వచ్చి ఇలా పోయారని ఎద్దేవా చేశారు. రోడ్డు నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూరచ నారాయణమూర్తి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతీఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి




**విజయనగరం:** వచ్చే ఎన్నికల్లో ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుంచి ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా కోట జంక్షన్ వరకు శుక్రవారం నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని, కలెక్టరేట్ వద్ద ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్యం చేసే ఉద్దేశంతో వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమాలను ఎన్నికల వరకు కొనసాగిస్తామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే మొదటి విడత స్వీప్ కార్యక్రమం పూర్తి అయ్యిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజన తెగలు నివసించే ప్రాంతాలు, సంతలు, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టి, ఓటుహక్కు వినియోగించే విషయంలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇటీవలే ఓటుహక్కు పొందిన యువ ఓటర్లను ఉత్సాహపరిచే కార్యక్రమంలో భాగంగా ఈ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతీఒక్కరినీ భాగస్వాములను చేసి, అత్యధిక ఓటింగ్ శాతం నమోదు చేసేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తాశిల్దార్ ఏవి రత్నం, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, యువ ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏయూ అభివృద్ధి చేసిన విధానం అభిలషణీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసిన విధానం అభిలషణీయమని ఏయూ భౌతికశాస్త్ర విభాగం పూర్వవిద్యార్థి డాక్టర్ కె.దుర్గా ప్రసాద్ అన్నారు. అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబరేటరీలో పనిచేస్తున్న కె.దుర్గా ప్రసాద్ ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో పీజీ పూర్తిచేసారు. ఈ సందర్భగా ఆయన గురువారం తన విభాగంలో విద్యార్థులనుద్దేశించి ప్రత్యేక ప్రసంగం అందించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కె.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ నా యూనివర్సిటీ...నా విభాగం తనకు ఎంతో గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. ఏయూను అభివృద్ధి చేసి, ఆధునీకరించిన విధానం ఆదర్శనీయమన్నారు. బోధన, మౌళిక వసతులు, పరిసరాలు, భవనాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి నాక్ ర్యాకింగ్‌లో ఏ ప్లస్ ప్లస్ సాధించి జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా నిలిపారన్నారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదర రెడ్డి ఎంతో ప్రణాళికతో పనిచేస్తూ అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేయడం, ఇంక్యుబేషన్, స్టార్టప్ సంస్కృతిని వర్సిటీలో పెంపొందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున దుర్గాప్రసాద్‌ని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, విభాగాధిపతి ఆచార్య శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం పోలీస్ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలంలో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబంధించి సబ్బవరం టోల్ గేట్ వద్ద ఉన్న మర్రిపాలెం పోలీస్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఈ మధ్యన అక్రమ మద్యం రవాణా కేసులో పట్టుకున్న సిబ్బందిని అభినందించి మరింత ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బందికి తెలియజేశారు.

ఎస్పీ వెంట సబ్బవరం ఎస్సై ఆర్.ధనుంజయ ఉన్నారు.

# ఏప్రిల్ 7వ తేదీన విశాఖపట్నంలో వికలాంగుల కోసం తొలిసారిగా కృత్రిమ అవయవాల శిబిరం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు చెందిన ప్రఖ్యాత మరియు జాతీయ అవార్డు పొందిన నారాయణ్ సేవా సంస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా వికలాంగుల సంక్షేమం కోసం గ్రాండ్ ఫ్రీ క్యాంపును నిర్వహించనుంది. ఏప్రిల్ 7వ తేదీన విశాఖపట్నంలోని విశ్వనాథ్ కన్వెన్షన్, పోర్ట్ స్టేడియం, కళావాణి ఆడిటోరియం ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది.ట్రస్టీ మరియు సంస్థాన్ డైరెక్టర్, దేవేంద్ర చౌబిసా, ప్రమాదాలు లేదా ఇతర అనారోగ్యాల కారణంగా శారీరకంగా వికలాంగులయ్యారు, వారి అవయవాలను కోల్పోతారు, వారి దుఃఖకరమైన జీవితాలను తగ్గించడానికి సంస్థాన్ నిబద్ధతతో సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు వ్యవస్థాపకుడు కైలాష్ మానవ్ జీ దృష్టితో స్ఫూర్తి పొంది, సంస్థాన్ గత 39 సంవత్సరాలుగా మానవత్వం మరియు వికలాంగుల రంగంలో సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని వికలాంగులకు సహాయం చేయాలనే సంకల్పంతో, భారీ ఎత్తున ఉచిత వికలాంగుల దిద్దుబాటు ఆపరేషన్ ఎంపిక మరియు నారాయణ్ కృత్రిమ అవయవాల నిర్వహణ శిబిరాన్ని విశాఖపట్నంలోని విశ్వనాథ్ కన్వెన్షన్ - పోర్ట్ స్టేడియంలో ఆదివారం, ఏప్రిల్ 7, ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల వరకు. ఈ చొరవ సంస్థాన్ యొక్క 'కువాన్ ప్యాసే కే పాస్' (దాహానికి దగ్గరగా) ప్రణాళిక క్రిందకు వస్తుంది, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1011వ శిబిరం.నారాయణ్ సేవా సంస్థాన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత శిబిరం అసాధారణమైనదని సంస్థాన్ మీడియా మరియు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ భగవాన్ ప్రసాద్ గౌర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో, సంస్థాన్‌కు చెందిన ఆర్థోటిస్టులు మరియు కృత్రిమ వైద్యుల అనుభవజ్ఞులైన మరియు ప్రత్యేక బృందం వికలాంగ రోగులను అంచనా వేస్తుంది. ఈ బృందం అధిక నాణ్యతతో తేలికైన మరియు మన్నికైన కృత్రిమ అవయవాల కోసం ఖచ్చితమైన కాస్టింగ్‌ను నిర్వహిస్తుంది మరియు అవయవానికి కొలతలు తీసుకోబడతాయి. సుమారు ఒక నెల తరువాత, వారి కొలత ప్రకారం, సంస్థాన్ ఈ వ్యక్తుల కోసం ఉచిత ఫిట్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహిస్తుంది, మాడ్యులర్ కృత్రిమ అవయవాలను పంపిణీ చేస్తుంది.ఈ శిబిరానికి విశాఖపట్నంలోని ప్రముఖులకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రులకు సంస్థాన్ ఆహ్వానాలు పంపిందని గౌర్ పేర్కొన్నారు. 20కి పైగా సంఘాలు మరియు సంస్థలు చేరాయి. స్వచ్ఛంద సహాయకులుగా నారాయణ్ సేవా సంస్థాన్ శిబిరం. వారి సహాయం ద్వారా, శిబిరం వికలాంగులకు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. సదస్సులో సంస్థ అధికారులు, ప్రజావాణికి సమన్వయకర్తలు హేమంత్ మేఘ్వాల్, జగదీష్ మేఘవాల్ క్యాంపు పోస్టర్‌ను ఆవిష్కరించారు.సంస్థాన్ ట్రస్టీ చౌబిసా, వికలాంగులు శిబిరం యొక్క ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ శిబిరం నుండి ప్రయోజనం పొందాలనుకునే వారు తమ ఆధార్ కార్డు, వైకల్య ధృవీకరణ పత్రం మరియు వారి వైకల్యాన్ని తెలిపే రెండు ఛాయాచిత్రాలను తీసుకురావాలని ఉద్ఘాటించారు. క్యాంప్‌సైట్‌లో రోగులకు కాంప్లిమెంటరీ భోజనం అందజేస్తామని హామీ ఇచ్చారు.1985 నుండి, నారాయణ్



సేవా సంస్థాన్ నార్ సేవా-నారాయణ సేవా స్ఫూర్తితో మానవాళికి అవిశ్రాంతంగా సేవ చేస్తోంది. సంస్థాన్ వ్యవస్థాపకుడు-చైర్మెన్, కైలాష్ మానవ్, మానవతా సేవకు చేసిన కృషికి భారత రాష్ట్రపతి పద్మశ్రీ అవార్డుతో సత్కరించారు. అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ నాయకత్వంలో, సంస్థాన్ వైద్య, విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు క్రీడా అకాడమీల ద్వారా లక్షలాది మంది వికలాంగులకు మానసికంగా మరియు శారీరకంగా మరియు ఆర్థికంగా సాధికారత కల్పించింది. 2023 సంవత్సరంలో, ప్రశాంత్ అగర్వాల్ తన విశేషమైన కృషికి రాష్ట్రపతి అవార్డుతో సత్కరించారు. సంస్థాన్ ఇప్పటివరకు 41,200 కంటే ఎక్కువ కృత్రిమ అవయవాలను అమర్చింది. ఈ సమావేశం లో సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి పాల్గొని ఫోన్ నెంబర్ 723 0012630 కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు ఏడవ తేదీ ఉదయం 8 గంటల నుంచి నిష్ణాతులైన వైద్యులు వైద్య బృందం ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారందరికీ కృత్రిమ అవయవాలను నెలరోజులు వ్యవధి తర్వాత తీసుకున్న కొలతల ఆధారంగా వారికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బంగారు రాజు జి జగదీష్ ఎం.వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 17న జరిగే గ్రూప్ -1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



**విజయనగరం:** ఈ నెల 17న జరిగే గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత ఆదేశించారు. స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణపై ఏపిపిఎస్‌సి ప్రతినిధులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లు, లైజనింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పరీక్ష నిర్వహించేటప్పుడు పాటించాల్సిన నిబంధనలు, ఆయా అధికారుల విధులు, బాధ్యతలను వివరించారు.

ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ, ఆదివారం జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 6,568 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలు వరకు జరుగుతుందని చెప్పారు. పరీక్ష ప్రారంభానికి కనీసం గంటముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం పరీక్షకు 9.45 గంటలు తరువాత, మధ్యాహ్నం 1.45 గంటలు తరువాత, పరీక్షా కేంద్రం లోపలికి అభ్యర్థులకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. హాల్ టిక్కెట్‌తోపాటు ఒరిజనల్ గుర్తింపు కార్డు (పాస్‌పోర్ట్, ఓటర్ ఐడి, పాన్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి అయితే గుర్తింపు కార్డు)ను తీసుకురావాలని చెప్పారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటకు పంపించకూడదని స్పష్టం చేశారు. అభ్యర్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, చుట్టుప్రక్కల జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని చెప్పారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి చేయడానికి శుక్రవారం నుంచే కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ వరకు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటలు వరకు ఈ కాల్ సెంటర్ (08922236947, సెల్ : 7382242251, 9848381463) పనిచేస్తుందన్నారు. గ్రూప్ 1 పరీక్షను ప్రశాంతంగా, పక్కాగా నిర్వహించేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని డిఆర్‌ఓ కోరారు.

ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ వి.బాబూరావు, ఏఎస్‌ఓ పి.సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడో రోజూ విజయవంతంగా డయల్ యువర్ కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ - ఓటర్స్ హెల్ప్ లైన్ కార్యక్రమంలో మూడో రోజు కూడా విజయవంతంగా సాగింది. శుక్రవారం వీసీ హాలు నుంచి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పాల్గొని ప్రజల నుంచి ఫోన్ ఇన్ ద్వారా వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 17 మంది ఫోన్ చేసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. వాటిని సావధానంగా విన్న జిల్లా కలెక్టర్.. ఫిర్యాదులన్నింటికీ శనివారం సాయంత్రంలోగా పరిష్కారం చూపాలని, నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా వచ్చిన వినతులపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించి వాటి పురోగతి గురించి తెలుసుకున్నారు. ఓటరు చిరునామా మార్పు, కొత్త కార్డు పొందుట, ఇంటిపేరు సరిచేయుట, వయసు తప్పుగా నమోదవుట తదితర అంశాలపై పలువురు ఓటర్లు కలెక్టర్ కు నివేదించారు. ఓటు వేసే సమయంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్ధులకు, వికలాంగులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని, వీల్ ఛైర్లు ఏర్పాటు చేస్తామని పలువురు ఓటర్ల ప్రశ్నలకు బదులుగా కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఓటు బదిలీ, చిరునామా మార్పులు, ఎపిక్ కార్డుల జారీ విషయంలో తక్షణ చర్యలు చేపడతామని, మరింత సమాచారం, సహకారం అందించేందుకు బీఎల్వోలను ఓటర్ల ఇంటికి పంపిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కలెక్టరేట్ ఏవో బీఎస్ దేవ్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ల జారీలో అక్రమాలు...!?



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో అక్రిడేషన్ల జారీలో అక్రమాలు జరిగినట్లు పార్వతీపురం జర్నలిస్టు ఫారం ప్రతినిధులు ఆరోపించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పార్వతీపురం జర్నలిస్ట్ ఫోరం (పిజేఎఫ్) అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ప్రధాన కార్యదర్శి టి. రామ్మోహన్, ట్రెజరర్ ఉపేంద్ర తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు జారీచేసిన అక్రిడేషన్ల జాబితా కావాలంటూ సమాచార హక్కు చట్టం ద్వారా డిఐపిఆర్‌ఓ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచారం కోరినట్లు వారు తెలిపారు. అక్రిడేషన్లు జాబితా కావాలని గతంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కోరినప్పటికీ స్పందన లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదన్నారు. ఇటీవల సమాచార హక్కు చట్టంలో అడిగినప్పటికీ ప్రశ్నల రూపమంటూ తిరిగి సమాధానం ఇచ్చారన్నారు. గతంలో అడిగిన సమాచారంలో 16వ పాయింట్ లో తమ కార్యాలయ పరిధిలో జారీచేసిన అక్రిడేషన్ల జాబితా పూర్తి వివరాతో ఇవ్వగలరు అని సమాచారం కోరినా అందులో కూడా ప్రశ్న రూపం ఉందంటూ సమాధానం ఇవ్వాలేదన్నారు. అందుకే మరలా సమాచార హక్కు చట్టంలో సమాచారం కోరడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా డి పి ఆర్ ఓ కార్యాలయం అక్రిడేషన్ల జారీలో తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా జారీ చేశారన్నారు. రోజు ప్రింట్ కాని పేపర్లుకు, సర్క్యులేషన్ లేని పేపర్లకు తమ ఇష్టారాజ్యంగా అక్రిడేషన్లు జారీ చేశారన్నారు. జిల్లాలో పని చేయనివారికి, అలాగే రూరల్ రిపోర్టర్లుగా పనిచేస్తున్న వారికి డెస్క్ జర్నలిస్టులుగా, కనీసం అవగాహన లేనటువంటి వారికి ఆయా హోదాలలో అక్రిడేషన్లు జారీ చేశారన్నారు. అక్రిడేషన్ల జారీలో పలు అవకతవకుల జరిగినట్లు ఆరోపించారు.

ఏ తప్పు లేకపోతే ఎందుకు అక్రిడేషన్ జాబితా ఇవ్వటం లేదనేది అధికారులకే తెలియాలన్నారు. ఇక కలెక్టర్ కార్యాలయం నుండి ఇచ్చే వార్తలన్నిటికి వీడియోలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రెస్ నోట్లు కూడా సక్రమంగా రాయలేని పరిస్థితి ఉందన్నారు. తప్పులు తడకలుగా, అక్షర దోషాలతో ఇస్తున్నారన్నారు. అధికారులను మభ్యపెట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి నెలకొందన్నారు. అక్రిడేషన్ లో జారీలో జరిగిన అక్రమాల మూలంగా అనర్హులు ప్రభుత్వ ఇళ్ల స్థలాలు, బస్సు సదుపాయాలను పొందే అవకాశం ఉందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అక్రిడేషన్ల జారీలో జరిగిన అక్రమాలను గుర్తించి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నామని వారు తెలిపారు.

# రైతులకు పంటల ధృవ పత్రాలు జారీ చేసిన డిఎఓ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో లైన్ కొత్తూరు రైతు భరోసా కేంద్రం లో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు శుక్రవారం నాడు రబీ పంట కాలంలో మండలంలో 1306 మంది రైతులకు వివిధ పంటలు వేసిన మినిము,పెసర మరియు జనుము వేసిన రైతుల వివరములను నమోదు చేసి వాళ్లకు ధృవ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరు రైతు భరోసా కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ పిఎమ్ కిసాన్ అమౌంట్ జమ అవ్వని రైతులను రైతు భరోసా కేంద్రాలు ను వ్యవసాయ సహాయకులు ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సహాయ సంచాలకులు వసంత కుమారి,వ్యవసాయ అధికారి సరోజినీ, వ్యవసాయ సహాయకులు దివ్య,రైతులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసు నివేదిక బయట పెట్టాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసు పై సిబిఐ ఇచ్చిన నివేదికను వెంటనే బయట పెట్టాలని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు ..శుక్రవారం ఎన్టీఆర్ మార్కెట్ యార్డులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి మృతి చెంది నేటికి ఐదేళ్లు పూర్తి అయిన దర్యాప్తు పూర్తి కాకపోవటం అనుమానాలకు తావిస్తుందన్నారు ప్రభుత్వం దోషులను కాపాడుతుందని ఆరోపించారు ముఖ్యమంత్రి కే సొంత బాబాయ్ అయిన వివేకానంద రెడ్డి హత్య దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ,బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు , తదితరులు ప్రసంగించారు కొణతాలఆధ్వర్యంలో ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివేకానంద రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

బాబాయ్ హత్యలో అబ్బాయి పాత్ర ఎంత, గొడ్డలి దెబ్బను గుండె పోటు ప్రచారంగా మార్చింది ఎవరు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వుగ్గిన రమణమూర్తి, వేగి గోపికృష్ణ ,దూలం గోపి, మల్ల శ్రీను ,మళ్ల సంతోష్ జనసేన టిడిపి బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న వార్షిక కళ్యాణోత్సవాలకు చురుకుగా సాగుతున్న ఏర్పాట్లు : టీటీడీ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తం గా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించబడే వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు శుక్రవారం తెలియజేశారు. స్వామివారి ఉత్సవ కార్యక్రమంలో సంబంధించి ఆయన వివరాలు అందజేశారు. 19వ తేదీ మంగళవారం సాయంత్రం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము రిత్విక్ వరుణ కంకణ ధారణ అంతరాలయ పూజ నిర్వహించిన అనంతరం శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో వేంచేపు చేసి తిరువీధి సేవతో మృత్సంగ్రహణం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అనంతరం నిత్య సేవా కాలములు ప్రసాద్ నివేదనలో తీర్థ గోష్టి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను అశ్వ వాహనంపై అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తరువాత ఆలయం లో గల వార్షిక కళ్యాణ మండపంలో స్వామి వార్లను వేంచేపు చేసి అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన చతుస్థాన అర్చనలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.20వ తేదీ బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై గల మాళవిరాట్ సన్నిధిలో స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరికీ సర్వదర్శనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా ఉదయం భేరీపూజ తరువాత శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను పెద్దపల్లకిలో అదిష్టింప చేసి ఆలయంలోనూ మరియు స్వామివారి మాడవీదులలోనూ గల అష్టదిక్పాలకులకప ప్రత్యేక ఆహ్వానము అనంతరం ధ్వజ ఆరోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి 7 గంటలకు కలికి వెంకటేశ్వర స్వామి వారు ఇత్తడి గరుడ వాహనంపైనా శ్రీదేవి భూదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దాతల సహాయముతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇత్తడి గజ వాహనము పైన ఎదురెదురుగా వేంచేపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన ఉపమాక సింహాద్రి ఆచార్యులు వారి ఇంటి వద్ద పూర్వపు సాంప్రదాయాన్ని అనుసరించి కన్యా వరుణ సమాజము ఎదురు సన్నాహ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రముఖ కవయిత్రి ఉపన్యాసకురాలు డాక్టర్ గొట్టుముక్కల గాయత్రీ దేవిచే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి 11 గంటలకు రథోత్సవ కార్యక్రమం అనంతరం స్వామివారి ఆలయ గాలి గోపురం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.20వ తేదీ నుండి 25వ తేదీ వరకూ ఆలయంలోనూ గ్రామంలోనూ గల అష్టదిక్పాలకు ఉదయం సాయంత్రం శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి బలిహరణలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.21వ తేదీ గురువారం రాత్రి హంస వాహనంపై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుందని చెప్పారు.23వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ శ్రీనివాస భక్త సమాజం ఉపమాక వారిచే సామూహిక విష్ణు సహస్రనామ పారాయణలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి ఏడు గంటలకు సదస్యం (పండిత సభ) మహోత్సవం అనంతరం పుణ్యకోటి వాహనము పై స్వామివారి తెలివిది సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.24వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు స్వామివారిని రాజాధిరాజ వాహనము పై అధిష్టింపజేసి చుక్కలవాని లక్ష్మీపురం గ్రామ సమీపానగల స్వామివారి తోటలో తోటోచు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.రాత్రి 8 గంటలకు ఇత్తడి గజవాహనముపై స్వామివారి తిరువీధి సేవ అనంతరం శేష హోమము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.25వ తేదీ సోమవారం ఉదయం గ్రామంలో గల అష్టదిక్పాలకలకు బలి విసర్జనలు ఆలయంలో మహా పూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంపై అధిష్టింపజేసి రాజయ్యపేట సముద్ర తీరతీరం వద్దకు తీసుకుని వెళ్లి సుదర్శన పెరుమాళ్ వారికి అవబృద స్నానము స్వామివారి ఉత్సవ మూర్తులకు తాత్కాలిక మండపంలో ప్రత్యేక తిరుమంజన ములు, నూతన వస్త్ర అలంకారములు తిరువారాధనలు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం రాత్రి 9 గంటల నుండి స్వామివారి అస్థాన మండపంలో డోల ఉత్సవము (అద్దపు సేవ) అనంతరం రాత్రి 11గంటలకు రథోత్సవము జరుగుతుందని చెప్పారు.అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులు రథముపై ఉండగా శ్రీ తిరుమంగై ఆళ్వార్ లను పల్లకిలో వేంచేపు చేసి మూడుసార్లు గ్రామ తిరువీధి సేవ అనంతరం చోర మండపం వద్ద తిరుమంగై ఆళ్వార్ వారి చోర సంవాదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తరువాత ఆస్థాన మండపంలో స్వామివారిని ఆలయంలో ఉభయ దేవరులను ఉంచి లక్ష్మి సంవాదం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు తరువాత నిత్య సేవా కాలములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగము జరుగుతుందని చెప్పారు దీంతో స్వామివారి ఉత్సవ కార్యక్రమంలో పూర్తి అవుతాయని 26వ తేదీ మంగళవారం నుండి 28వ తేదీ బుధవారం వరకు వరుసగా మూడు రోజుల పాటు రాత్రి కార్యక్రమములు అన్నీ పూర్తి అయిన తర్వాత పుష్పయాగ ఉత్సవ కార్యక్రమములు (పవళింపు సేవలు) నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

స్వామివారి ఉత్సవములలో భాగంగా ఏప్రిల్ ఏడవ తేదీ వరకు స్వామివారి యాత్ర కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకట కూర్మేశ్వరరావు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు నల్ల చక్రవర్తుల శ్రీనివాసులు భాగవతం గోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ పెట్టాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి. ఆర్. ఓ పద్మావతితో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 75 వినతులను స్వీకరించారు. స్వీరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు అందించి పరిష్కారానికి చొరవ చూపాలని స్పష్టం చేసారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమా వళి పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాడేరు మండలం మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ మినులూరు పంచాయతీ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, స్థంబాలకు మరమ్మతులు చేపట్టాలని ,పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని వినతి పత్రం సమర్పించారు.

హుకుంపేట మండలం కొట్నాపల్లిలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ వలన గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని క్వారీని నిలుపుదల చేయాలని కె. చిట్టిబాబు వినతి పత్రం లో పేర్కొన్నారు.

హుకుంపేట మండలం పలు పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు నిర్మించానని సంబంధిత బిల్లులు మంజూరు చేయాలని జె. వరహాలు దరఖాస్తును అందజేసారు.

హుకుంపేట మండలం మజ్జివలస నుండి కొండయ్యపాడు గ్రామం వరకు ఏడు కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని బూర్జ ఎంపిటిసి మజ్జి హరి వినతి పత్రంలో సమర్పించారు.

చింతపల్లి మండలం అంజలి శనివారం మాడెంబంధ గ్రామం నుండి పాల మామిడి గ్రామం వరకు మూడు కిలో మీటర్ల రోడ్డు నిర్మించాలని సి.హెచ్.రామారావు వినతి పత్రం అందజేసారు.

పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయతీ నందిగరువు గ్రామస్తులు నందిగరువు నుండి 12వ మైలు రాయి వరకు రోడ్డు నిర్మించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ. ఇ. డి.వి.ఆర్. ఎం. రాజు, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్, ఐసిడిఎస్ పి. డి. సూర్యలక్ష్మి, ఎస్.డి.సి, వి.వి.ఎస్. శర్మ, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, ఐటిడి ఏ పరిపాలనాధికారి హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జేసీబీతో పూడికతీత పనులు ప్రారంభం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీకి ఐఓసి సహకారంతో అందించిన 30 ప్లస్ నూతన జేసీబీతో యానాద్రి కాల్వలో పేరుకు పోయిన సిల్టు తొలగింపు పనులను శుక్రవారం నాడు మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమా కుమారి, మున్సిపల్ కమిషనర్ కె.ఎస్. కొండలరావులు జెండా ఊపి ప్రారంభించారు. తొలుత గుజ్జిప్ప కళ్యాణ మండపం నుంచి కొత్త పేట వరకు ఉన్న యానాద్రి కాలువలో సిల్టును తొలగించనున్నట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మ్యానేజర్ ప్రభాకర్ రావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు అరేపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, గొర్లె వెంకట్, పిలా త్రినాథ్(డాక్టర్),కో-ఆప్షన్ సభ్యులు దూది నర్సింహ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,ఏ ఈ, శానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అనుసరించి ఆర్మ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించాలి






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆర్మ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్ కు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్ ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే కోడ్ అమల్లోకి వస్తుందని, ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది ఎన్నికల నియమావళిని అనుసరించి క్రమశిక్షణతో పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు.

ఎటువంటి ఘటనలు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఉమ్మడి జిల్లాలో పోలీస్ సిబ్బందికి కోపరేటివ్ సొసైటీ ద్వారా లోన్ సౌకర్యం పటిష్టంగా పనిచేస్తుందని అభినందించారు. పోలీస్ సిబ్బంది అత్యవసర సమయాల్లో విద్య, వైద్యం,

గృహ నిర్మాణం, వివాహాది అవసరాల కోసం 4 నుండి 5 లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా త్వరలో హోంగార్డుల సంక్షేమలో భాగంగా కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.జిల్లా ఎస్పీ ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ విని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, మన్మధరావు, సంజీవరావు, నరసింహమూర్తి , అరవింద్ కిషోర్, అర్ఎస్సైలు ఆదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో పట్టణ విద్యార్థిని ప్రతిభ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి యం. శిరీష రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అనకాపల్లి జిల్లా రన్నరప్ ట్రోఫీని సాధించడంలో కీలకపాత్ర పోషించినట్లు గురువారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 10 వ తేదీ వరకు ప్రకాశం జిల్లా మైనంపాడులో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ మహిళల హాకీ పోటీలు జరిగాయి.ఈ పోటీలలో అనకాపల్లి జిల్లా తరుపున పాల్గొన్న కళాశాల విద్యార్థిని శిరీష చక్కని ప్రతిభను ప్రదర్శించి అనకాపల్లి జిల్లా రన్నరప్ గా నిలవడంలో కీలక పాత్ర పోషించిందన్నారు.అనంతరం శిరీషను,ఆమెకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై. పోలిరెడ్డిని అభినందించారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676